


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 25 జూలై 2025 17 పేజీలు


### ఇందిరా మహిళ శక్తి కింద

## ఎరువులు, విత్తనాల దుకాణాల ఏర్పాటు



- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
- బోయినపల్లి మండలంలో 2 ఎరువులు, విత్తనాల దుకాణాలు ప్రారంభం

సూర్య బోయినపల్లి

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పేర్కొన్నారు. ఇందిరా మహిళా కింద బోయినపల్లి మండలం కేంద్రంలో ధరిత్రి మహిళా సమాఖ్య అలాగే విలాసాగర్ గ్రామంలో విలాసాగర్ గ్రామైక్య సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన ఎరువుల, విత్తనాల దుకాణాలను చొప్పదండి ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే




(మిగతా 2లో)

### వికలాంగులకు ట్రైసైకిల్స్ అందజేసిన

## మంత్రి అడ్లూరి

సూర్య ధర్మపురి 2లో





### పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో

## విధులు నిర్వహించండి

- ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల పై నిఘా పెంచండి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

సూర్య-గోదావరిఖని 2లో

## ఘనంగా కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు
- జిల్లా ఆస్పత్రిలో బాలింతలకు కేసీఆర్ కిట్ల పంపిణీ
- జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం
- మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు

సూర్య రాజన్న సిరిసిల్ల 2లో





## సకల శుభాల సంరంభం దివ్య శ్రావణమాసం

- మహిళల అనుకూల మాసం లక్ష్మీ మాసం

8లో

సూర్య కోరుట్ల రూరల్

సకల శుభాల శ్రావణమాసం లక్ష్మీ మాసం అని మహిళలు ఈ మాసాన్ని పవిత్రంగా భావించి శుచి నిష్టతో సకల సౌభాగ్యాలు కలగాలని లక్ష్మీ అమ్మవారిని వేడుకుని అభ్యంగనస్నానాలు ఆచరించి పసుపు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వారు ముత్తయిదువులను వారి గృహాలకు ఆహ్వానించి వారికి పసుపు కుంకుమలు ఫలదానాలు ఇవ్వడంతో పాటు మహాప్రసాదాలను మహాపుష్పం భోజన తాంబూలాలను అందజేస్తారు.






# ఇందిరా మహిళ శక్తి కింద ఎరువులు, విత్తనాల దుకాణాల ఏర్పాటు

(మొదటి పేజి తరువాయి)

క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే 3 దుకాణాలు ప్రారంభించామని వివరించారు.ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ , ఐకెపి ఎపిఎం జయసుధ, తాసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమణారెడ్డి, సేస్ డైరెక్టర్ సుధాకర్,మాజీ ఎంపీపీ వేణుగోపాల్ స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ట్రైసైకిల్స్ అందజేసిన మంత్రి అడ్లూరి

**సూర్య ధర్మపురి**

మండలంలోని జైన గ్రామానికి చెందిన ఇరువురు వికలాంగులకు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ట్రైసైకిల్స్‌ను అందజేశారు. ఇటీవల మండలం జైన పర్యటనకు వెళ్ళిన సందర్భంగా కోదూరు నరేష్, కోదూరు సుధాకర్ అనే వికలాంగులు ట్రైసైకిల్స్ లేక ఇబ్బంది పడు తున్న విషయాన్ని మంత్రిని కలిసి వివరించగా వెంటనే స్పందించిన అడ్లూరి జిల్లా అధికారులతో మాట్లాడి రెండు ట్రైసైకిల్స్‌ను మంజూరు చేయిం చి అట్టి ట్రైసైకిల్స్‌ను గురువారం అందజేసారు.



మంత్రి సహాయాన్ని అందుకున్న నరేష్, సుధా కర్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వారం క్రితం గ్రామ పర్యటనలో నరేష్, సుధాకర్ ట్రై సైకిళ్ల కోసం తనను అభ్యర్థించారని,వారికి ఇచ్చిన మాట ప్రకారం తానే స్వయంగా వారి నివాసానికి వెళ్లి ట్రై సైకిళ్లను అందజే సినట్లు పేర్కొన్నారు. అలాగే నిబంధనల ప్రకారం త్వర లోనే నరేష్, సుధాకర్‌లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు, అధి కారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య తిమ్మాపూర్**

ఎరువుల దుకాణాదారులు కృత్తిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో గల CSC VLE, శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాలలో కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణ దారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఉన్నారు.

# పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించండి

**సూర్య-గోదావరిఖని:**



పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియం త్రణలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఈ మేరకు గురువారం నేర సమీక్ష లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధి కారులతో ఇక్కడి కమిషనరేట్ లో అర్థ వార్షిక నేర సమీక్షా సమావేశం జరిగింది. ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహి ళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అనే అంశాలపై సీపీ పోలీస్ స్టేషన్ ల వారిగా అయా స్టేషన్ హౌస్ ఆఫీసర్ లతో సమీక్ష జరిపారు. అదేవిధంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఆయన సుదీర్ఘంగా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ క్రైమ్ కు సంబంధించిన నేరాలు ఒక పెద్ద సమస్యగా మారాయని, సైబర్ క్రైమ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి సూచించారు. ప్రజలను అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైతం సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఇతర కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతి కతతో పాటు, శాస్త్రీయ పద్ధతులను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, అనవసరమైన విషయాల్లో ఎవరిని కూడా పోలీస్ స్టేషన్‌కు పిలిపించ కూడదని చెప్పారు. ఏదైనా సంఘటన జరిగి నప్పుడు తప్పక వీడియోగ్రాఫి తప్పకుండా తీపించాలని, సాక్ష్యంలో వీడియో, ఫోటో గ్రాఫి అప్లోడ్ చేయాలని అప్పుడే నేర దర్యాప్తు, నిందితుల పై నేర నిరూపణ లో బలమైన సాక్ష్యం అవుతుందని చెప్పారు. గతం లో నమోదైన పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాలని సీపీ ఆదేశించారు. మహి ళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయని చెప్పారు. రాబోయే పంచాయితీ ఎన్నికలను దృష్టిలో పోలీసు అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి తగు సమాచారాన్ని సేకరించాలని, ప్రతి గ్రామం లో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరిం చడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటా యని చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని, దొంగ్ తనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, నేఉంటూనియంత్రణ కు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని చెప్పారు. పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే ఎవరిని కూడా సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి డిసిపి ఎ .భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, కమిషనరేట్ అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ తోపాటు కమీషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ విభాగాల ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి అధ్యక్షతన స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత, పేదల, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. పటాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా ఆసుపత్రిలోని బాలింతలకు కేసిఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిందం చక్రపాణి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో బాలింతలకు అందజేసిన కేసిఆర్ కిట్ల పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.పేదలకు ఎంతో ఉపయోగకరమైన ఈ కిట్లను కేటీఆర్ జన్మదిన సందర్భంగా, గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గత సంవత్సర కాలంలో డెలివరీ అయిన ఆడపడుచులు అందరికీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.సిరిసిల్ల నియోజకవర్గానికి 3000 కిట్లు వచ్చాయని, త్వరలోనే జిల్లా పార్టీ కార్యాలయంలో అర్హులైన అందరు ఆడపడుచులకు అందజేస్తామని ఆయన వెల్లడించారు.



**- జిల్లా పార్టీ కార్యాలయంలో..**

కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో రక్తదాన శిబిరం నిర్వహించి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. 49 మంది పార్టీ యువ కార్యకర్తలు రక్తదానం చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బాలింతలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేసిన అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చీటీ నరసింహారావు, బొల్లి రామ్మోహన్ లతో పాటు మాజీ కౌన్సిలర్లు దార్ల సందీప్, అన్నారం శ్రీనివాస్, కల్లూరి రాజు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి లతోపాటు మాజీ కౌన్సిలర్లు,సర్పంచులు, ఎంపీటీసీలు, పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.







నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 25 జూలై 2025 3


ప్రభుత్వ వసతి గృహాలలో
# కోడిగుడ్ల సరఫరా టెండర్ల పర్యవేక్షణకు కమిటీ

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## - వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఏడాదిపాటు కోడి గుడ్ల సరఫరా టెండర్ల పర్యవేక్షణకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. కోడిగుడ్ల సరఫరా టెండర్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా విద్యాధికారి, ఆయా రెసిడెన్షియల్ విద్యాలయాల బాధ్యులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సభ్యులుగా ఈ కమిటీలో ఉంటారని



వెల్లడించారు.ప్రభుత్వ వసతి గృహాల నుండి కోడిగుడ్ల ఇండెంట్ వివరాలు జిల్లా కలెక్టరేట్ కు సమర్పించాలని జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుండి నేరుగా సప్లయర్‌కు అవసరమైన కోడిగుడ్ల ఇండెంట్ ను సమర్పించడం జరుగుతుందని, గత సంవత్సరం అడ్మిషన్లకు అదనముగా 10% విద్యార్థుల సంఖ్యను పెంచి ఇండెంట్ తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కోడిగుడ్డు బరువు 45 గ్రాముల నుంచి 52 గ్రాములు ఉండాలని, ప్రతి మాసము రెండుసార్లు సప్లై చేయాలని, అర్హత, అనుభవం వారికి నిబంధనల ప్రకారం కోడిగుడ్ల సరఫరా చేసే హక్కులు అందజేస్తామని, కోడిగుడ్ల సరఫరాలో ఆలస్యం చేస్తే పెనాల్టీలు విధిస్తామని కలెక్టర్ తెలిపారు. టెండర్ల విధానం, టెండర్ల ఆహ్వానం, తెరవడం తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు.సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఆయా విద్యాలయాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

## - శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెడితే జైలు శిక్షలు తప్పవు

## - అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం - ఎస్పీ మహేష్ బి. గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సామాజిక మాధ్యమాల్లో మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా,ఒక వర్గాన్ని,పార్టీని టార్గెట్‌గా చేసుకొని పోస్టులు పెట్టె వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టినా,వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసైనా, ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా పోస్టులు పెట్టినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. సామాజికమధ్యమాల్లో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సూచించారు. సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ట్రాకింగ్ విభాగం ప్రతి పోస్టును నిశితంగా పరిశీలించడం జరుగుతుందని



ఆయన తెలిపారు.జిల్లాలో సోషల్ మీడియా విభాగం ద్వారా సోషల్ మీడియా పోస్టులపై నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. సామాజిక మధ్యమల్లో మతవిద్వేషాలు,ఒక వర్గాన్ని,పార్టీని టార్గెట్‌గా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులపై, వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారి సమాచారం సోషల్ మీడియా ట్రాకింగ్ సెల్ ఫోన్ నెంబర్ 8712537826కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

బీఆర్ఎస్ అధ్వర్యంలో
# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## - రాజన్నకు కోడె మొక్కు చెల్లింపు - బాలింతలకు కేసీఆర్ కిట్ల అందజేత

**సూర్య వేములవాడ**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి వర్యులు తారక రామారావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వేములవాడ రాజరాజేశ్వర స్వామికి కోడెమొక్కు చెల్లించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చల్మెడ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గిఫ్ట్ ఎ స్మైల్‌లో భాగంగా బాలింతలకు 200ల కెసిఆర్ కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా బాలింతలు మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన సందర్భంగా కెసిఆర్ కిట్లను అందజేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభు



త్వంలోకి రావడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నాయకులు నరాల దేవేందర్, వాసాల శ్రీనివాస్, నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ప్రేమ్ చారి, మల్లేశం, వెంకట్ రెడ్డి, ముద్రకోల వెంకన్న, కొండ కనుకయ్య, సుంకపాక రాజు, రవిచంద్ర గౌడ్, కమలాకర్ రెడ్డి, అంజద్ పాషా, పర్వేజ్, ఉమర్, రఫీ, పోతు అనిల్ కుమార్, మంత సందీప్, సాయి పటేల్, మిద్దె వినీత్ తదితరులు పాల్గొన్నారు.




## నిలిచిన వర్షం నీరు... విద్యార్థులు బడి లోపలికి వెళ్ళేదెలా...?

- లోపలికి వెళ్ళడానికి విద్యార్థుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం దోసలగూడెం కాలనీలో ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి కేంద్రం ముందు వర్షం నీరు చేరి వెళ్లేందుకు వీలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షం వచ్చిందంటే వారి అవస్థలు వర్ణనాతీతం. ఏళ్లుగా సమస్య ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- కెసిఆర్ కిట్లను అందించిన బీఆర్ఎస్ నాయకులు

**సూర్యముస్తాబాద్**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల,పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ తల్లి ప్రధాన చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి,టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొంపల్లి సురేంద్ర రావు, పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాలరావు,బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం పెద్దపీట

- ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి

**సూర్య రుద్రంగి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఏఎంసీ చైర్మన్ చెలకల తిరుపతి అన్నారు. గురు వారం మండల కేంద్రంలో స్థానిక



జెడ్పీ ఎస్.ఎస్ హైస్కూల్లో కిచెన్ గార్డెన్ ను ప్రారంభించిన నాయకులు, అధికారులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోనే కూరగాయలను పండించడం అభినందనీయమని అన్నారు. కిచెన్ గార్డెన్లో పండించే కూరగాయలు ఎలాంటి మారక మందులు వాడకుండా ప్రకృతి సిద్ధంగా పండించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పౌష్టికాహారం విద్యార్థులకు అందించి వారి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో నటరాజు, ఎంపీఓ రాజేశ్వర్ గౌడ్, హెచ్.ఎం. సమ్మిరెడ్డి, మండల డాక్టర్ సురేష్ కుమార్, ఏఓ ప్రియదర్శిని, ఏంఈఓ రామకృష్ణ, కార్యదర్శి రామదాసు, ఉపాధ్యాయులు గడప వేణు, సతీష్, రాజారెడ్డి,ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానం...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో పలువురు నాయకులు మహానంది అవార్డు గ్రహీతలకు గురువారం ఘనంగా సన్మానం చేశారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్, మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్ చారిలు ఇటీవల తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మహానంది అవార్డులు అందుకున్నారు.వీరిని నర్మాల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు, రాజుపేట మాజీ సర్పంచ్ అల్లే సత్యం, మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి,మాల మహానాడు సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం శాలువాలతో ఘనంగా సన్మానించారు.



### మహిళలను జీవనోపాధి అంశాలలో

# బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమం

**- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహిళలకు సాధికారత కల్పించడానికి అన్ని జీవనోపాధి అంశాలలో వారిని బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమంను ప్రభుత్వం అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. గురువారం జగిత్యాలలోని మున్సిపల్ పార్క్ ఎదురుగా ఆనంద్ భవన్ టౌన్ హాల్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి, అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ మాఫీ కింద 2 వేల 670 స్వశక్తి సంఘాలకు 3 కోట్ల 11 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. వడ్డీ



లేని రుణాల కింద 123 సంఘాలకు 17 కోట్ల రూపాయలను, స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 25 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 17 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగింది. 138 ప్రభుత్వ స్కూళ్ళలో 2 కోట్ల 53 లక్షల నిధులతో మరమ్మతులు చేయించడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గంకు 3 కొత్త బస్సులు బీర్ పూర్, సారంగాపూర్, రాయికల్‌కు మంజూరు అయినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా, లోన్ బీమా కల్పించామని, ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని, సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందని అన్నారు. ఏకరూప దుస్తులు కుట్టడం ద్వారా జిల్లాలో 134 మహిళలకు నూతన కుటీర వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేశామని దీని ద్వారా వీరు 7 లక్షల 94 వేల రూపాయల ఆదాయం పొందినట్లు తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు పెట్టామని అన్నారు. జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద వెయ్యి మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామని, అదే విధంగా జగిత్యాల మండలం చల్‌గల్ గ్రామంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, జగిత్యాలచే జారీ చేయనైనది.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- సైబర్ క్రైమ్ టీమ్ అవగాహన**

**సూర్య జగిత్యాల**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బిసి వెల్ఫేర్ జూనియర్ కళాశాల జగిత్యాలలో సైబర్ క్రైమ్ టీమ్, పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఎస్ఐ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థినిలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని ఉన్నారు. ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్, జాబ్ ఫ్రాడ్, సైబర్ స్లేవరి, సైబర్ స్టేకింగ్, ఏపీకే ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు.




వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలనీ, ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు. అదే విదంగా మహిళలు హక్కులు, రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. షీ టీం పని విధానం, పోక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సైలు కృష్ణ,దినేష్, కానిస్టేబుల్ రాజేందర్, పోలీస్ కళ బృందం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలి

**- జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్**

**సూర్య గొల్లపల్లి**

అర్హులైన ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ అన్నారు. గురువారం భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు దేశవ్యాప్తంగా గ్రామ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత భీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన నమోదు కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా బ్యాంక్ లో లేదా పోస్టాఫీసు లో ఖాతా కలిగి ఉండి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన వారందరూ ఈ పథకాలకు అర్హులని చెప్పారు. సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీ కి కేంద్ర ప్రభుత్వం నమోదు చేయించుకోబడిన బ్యాంక్ ఖాతాలో రెండు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అవయవం కోల్పోయిన సందర్భం ఉన్నట్లయితే ఒక లక్ష రూపాయలు ఆ కుటుంబానికి



ఆర్థిక భరోసా ఇస్తుందని అన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్, మెసేజులకు ఎవరూ స్పందించవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ మోసాల ద్వారా డబ్బులు కోల్పోయినట్లు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఏపిఎం త్రివేణి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ అవినాష్, ఎస్బిఐ, యూబీఐ ఫీల్డ్ ఆఫీసర్లు, జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, సీ ఎఫ్ ఎల్ కోఆర్డినేటర్ రాజశేఖర్, సెర్ప్ సిసిలు, వివిధ గ్రామాల విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రైతులకు బ్యాంకులు రుణాలివ్వాలి

**- జిల్లా కలెక్టర్‌కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలోనీ రైతులకు రుణలిచ్చేందుకు బ్యాంకులు వివిధ రకాల ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కలెక్టర్ జోక్యం చేసుకుని రైతులకు రుణాళిచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సూచించారు. గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. రాష్ట్రంలో రైతుల భూములకు సంబందించిన పట్టాదారు పాసుబుక్కులు తనఖ పెట్టుకోకుండానే బ్యాంకులు పంట రుణాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలున్నప్పటికి జగిత్యాల జిల్లాలో బ్యాంకులు రైతులకు తనాఖ లేకుండా రుణాలు ఇవ్వడంలేదని వాపోయారు. అలాగే పట్టాదారు పాస్ బుక్కులు జారీ చేయబడిన అసైండ్ భూములకు సైతం పంట రుణాళివ్వాలన్నారు. పట్టాదారు పాస్ బుక్కులు బ్యాంకులో డిపాజిట్ లేకుండా, అలాగే పాస్ బుక్కులు కలిగిన ఆసైన్ భూములకు సంబందించిన రైతులకు పంట రుణలిచ్చేవిధంగా జిల్లా కలెక్టర్ లీడ్ బ్యాంక్ అధికారులు, వివిధ బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని జీవన్ రెడ్డి కలెక్టర్ సూచించారు.

## మండల కేంద్రంలో సాహూ మహారాజ్ కరపత్రం ఆవిష్కరణ

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రిజర్వేషన్ల పీతామహుడు రాజర్షి సాహు మహారాజ్ కరపత్రాన్ని బి ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల వినీత్ ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగే బి సి రిజర్వేషన్ల న్యాయోద్యమకారుడి చరిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భారత సామజిక ప్రజాస్వామ్య రిజర్వేషన్ల పితామహుడు భారత దేశంలో బిసి లు, దళితులు సామాజికంగా వెనుకబడిన వర్గాల వారి ఉన్నతికి ప్రభుత్వ పరంగా కొనసాగిస్తున్న అనేక సదుపాయాలు, హక్కులను 19వ శతాబ్దంలోనే తన కొల్హాపూర్ సంస్థాన ప్రజలకు అందించిన వీరుడని,వెనుకబడిన తరగతుల కోసం మొట్టమొదటిసారిగా 1902లో 50శాతం రిజర్వేషన్లను కేటాయించిన కొల్హాపూర్ సంస్థాన రాజు సాహు మహరాజని అన్నారు. పాఠశాలలు, వసతి గృహాలు ప్రారంభించి విద్యా బోధనను ఒక ఉద్యమంగా నడిపిన వ్యక్తి చరిత్ర ను ఈ నెల 26 నాటికి 123 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహా సభ నిర్వహిస్తున్నామని , ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల నాయకులు శశిధర్, సాయిరాం తదితరులు ఉన్నారు.


## ఐటీఐలో రెండవ దఫా అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

**జగిత్యాల అర్బన్**

పదవతరగతి పాసైన విద్యార్థులు ఐటిఐలో ప్రవేశానికి గాను రెండవ దఫా అడ్మిషన్ల కోసం దరఖాస్థులు ఆహ్వానిస్తున్నామని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జి. రవీందర్ తెలిపారు. జగిత్యాలలోని ప్రభుత్వ ఐటీఐ లో ఇంజనీరింగ్ ట్రేడ్స్, ఎలక్ట్రిషియన్ తో పాటు నూతనంగా ప్రవేశపెట్టిన కోర్సులలో శిక్షణ పొందుటకు వివిధ కోర్సులున్నాయని విద్యార్థిని, విద్యార్థులు ఆగస్టు 31 వరకు దరఖాస్తూ చేసుకోవచ్చన్నారు. మొదటి దఫా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రెండవ దఫాలో అప్షన్ పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఇట్టి అవకాశాలను వినియోగించు కోవాలని ప్రిన్సిపాల్ రవీందర్ కోరారు.

## ఘనంగా కే.టీ.ఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య పెగడపల్లి**



బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం కేటీఆర్ జన్మదిన సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, ఉప్పు గండ్ల నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు మాదారపు కరుణాకర్ రావు, గంగాధర్, బండి వెంకన్న, సాగి శ్రీనివాసరావు, ఉప్పులాంచ లక్ష్మణ్, సత్య నారా యణరెడ్డి రాకేష్ గౌడ్ షేక్ షకీల్, మడిగెల తిరుపతి, కాశెట్టి వీరేశం, సుంక రాజయ్య, బోగ లక్ష్మీ నారాయణ, నలువాల లక్ష్మణ్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 25 జూలై 2025 5


# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

## - ఇటుక, ఇసుక తక్కువ ధరకు ఇచ్చేలా కలెక్టర్ ఆదేశాలు - తగ్గనున్న ఇంటి నిర్మాణ ఖర్చులు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జిల్లా అధికారులు గుడ్ న్యూస్ అందించారు. పెద్దపల్లి జిల్లాకు 9427 ఇండ్లు ప్రభుత్వం మంజూరి చేసింది. అందులో 6018 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి ఉత్తర్వులు జారీ చేశారు. 3747 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయటానికి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సంబంధిత అధికారుల సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులకు జిల్లాలోని వనరులను ఉపయోగించి కొంత ఆర్థిక భారం తగ్గించుటకుగాను ఇటుక, ఇసుక, మేస్త్రీల చార్జీలపై నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇంటి నిర్మాణ సామగ్రి బయటి మార్కెట్ ధరకంటే తక్కువ ధరకు లబ్ధిదారులకు అందించేలా అధికారులు ధరలు నిర్ణయించారు. అధికారుల నిర్ణయంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కొంత నిర్మాణ ఖర్చులు తగ్గనున్నాయి. ఈ నిర్ణయంపై లబ్ధిదారులకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**- మట్టి ఇటుక ఒకటి రూ .5.50 గా నిర్ణయం**

ఇందిరమ్మ ఇండ్లకు మట్టి ఇటుక సరఫరా చేయుటకు ఇటుకబట్టీల యాజమానుల భాగస్వామ్యం ఉండాలని జిల్లాలోని ఇటుకబట్టీల యాజమాన్యములను కోరగా అందుకుగాను ఇటుకబట్టీల యాజమానులు అంగీకరించినట్లు కలెక్టర్ ప్రకటించారు. మట్టి ఇటుక (ఎర్రనిది) ఒక్కటి రూ. 5.50 పైసలకు ఇచ్చుటకు అంగీకరించారు.

**- గ్రామాల వారిగా కేటాయించిన ఇటుక బట్టీలు**

పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, పాలకుర్తి, కమాన్



పూర్ మండలాల లబ్ధిదారులకు పెద్దపల్లి మండలంలో తయారైన ఇటుక బట్టీల నుండి, సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు, జూలపల్లి మండలాల వారికి సుల్తానాబాద్ మండలంలోని ఇటుక బట్టీల నుండి, ధర్మారం ఇటుక బట్టీలు ధర్మారం మండల లబ్ధిదారులకు సరఫరా చేయాలి. రామగిరి, రామగుండం మండలాల్లో తయారయ్యే ఇటుక బట్టీల నుండి మంథని, రామగిరి, మంథని ముత్తారం మండలాల లబ్ధిదారులకు ఇటుకలు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**- మేస్త్రీ, సెట్రింగ్ చార్జీలు**

గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిర్ణీత చార్జీ కంటే మేస్త్రీ చార్జీలు అధికంగా తీసుకుంటున్నారని, ఇందువల్ల ఇండ్ల నిర్మాణానికి ఆలస్యం అవుతోందని అధికారుల దృష్టికి వెళ్లింది. తాపీ మేస్త్రీలతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మేస్త్రీ, సెంట్రింగ్ చార్జీలు నిర్ణయించారు. 400 చదరపు ఫీట్లు విస్తీర్ణంలో కట్టే ఇంటికి మేస్త్రీ అండ్ సెంట్రింగ్ చార్జీ రూ. 1 లక్షా 55 వేలు, ఆపై 600 చదరపు ఫీట్ల విస్తీర్ణంలో నిర్మించే ఇండ్లకు రూ2 లక్షల 20 వేలు ధర నిర్ణయించారు.

**- ఇసుక సరఫరా ధరల నిర్ణయం**

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా ఇచ్చుటకు జిల్లా స్థాయి ఇసుక సమీక్షా సమావేశంలో నిర్ణయించారు. కూలీలు, రవాణా చార్జీలను కలిపి నిర్ణయించిన ధరలో మాత్రమే ఇసుక సరఫరా చేయాల్సి ఉంటుంది. ఇసుక రీచ్ నుండి పెద్దపల్లి మండలానికి ట్రాక్టర్ ఇసుక రూ. 1200, సుల్తానాబాద్ రూ. 900, జూలపల్లి రూ. 1500, ఓదెల రూ. 1000, కాల్వ శ్రీరాంపూర్ రూ. 1000, పాలకుర్తి రూ. 2200, అంతర్గాం రూ. 1000, రామగుండం రూ. 2300, మంథని రూ. 1400, ధర్మారం రూ. 2200, కమాన్ పూర్ రూ. 2100, రామగిరి రూ. 2100 ధరకు లబ్ధిదారులకు ఇసుక సరఫరా చేయాలి.


**- నిరంతర పర్యవేక్షణకు వాట్సాప్ గ్రూపు**

ఇటుక, ఇసుక, మేస్త్రీ అంశాలలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దపల్లి హౌసింగ్ పిడి, వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తారు. ఇందుకు గాను ఆయా మండలాల్లో అధికారులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షిస్తూ ఏమైనా సమస్యలు వచ్చినచో వెంటనే పరిష్కరించవలసి ఉంటుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పెద్దపల్లి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చోట ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణములు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పై ఆదేశాలు పాటించని వారిపై సెక్షన్ 223 భారత న్యాయ సంహిత క్రింద చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ప్రభుత్వానికి కనువిప్పు కలిగేందుకే ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం

## - నా గుండెల నిండా రామగుండం నియోజకవర్గ ప్రజలు
## - ప్రజలకు సేవ చేయడానికే అమెరికాను వదిలి స్వగ్రామానికి వచ్చాను
## - బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత వ్యళ్ల హరీష్ రెడ్డి

**సూర్య-గోదావరిఖని**



ఎన్నికలకు ముందు ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12 వేలు భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తకుండా వారిని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేందుకు ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత వ్యళ్ల హరీష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా నిరుపేద ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఇక్కడి ప్రెస్ క్లబ్ లో గురువారం కుటుంబ పెద్దను కోల్పోయిన, నిరుపేద కుటుంబానికి చెందిన 19 మంది ఆటో కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం అందిం చారు. ఈ సందర్భంగా వ్యళ్ల హరీష్ రెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు తాను ఎండగట్టడం జరుగుతుందని, ఆటో డ్రైవర్లకు పూర్తిగా ఉపాధి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా తెలంగాణలోని రైతులు, మహిళలు, నిరుద్యోగ యువతకు కూడా అనేక హామీలు అబద్ధపు మాటలు చెప్పి, గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు ఏం చేశారో చెప్పాలని సవాలు విసిరారు. తాను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు తనపై లేనిపోని అబండాలు వేస్తూ ఇప్పటికే పది పన్నెండు కేసులు నమోదు చేశారని, అయినప్పటికీ బెదిరేది లేదని, రామగుండం నియోజకవర్గ ప్రజలు తన గుండెల్లో ఉన్నారని వారి కోసం ఎంతటి త్యాగానికైనా వెనుకాడేది లేదని హరీష్ రెడ్డి తేల్చి చెప్పారు. 18 ఏళ్ల పాటు అమెరికాలో ఉండి కేవలం తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితులై, రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా తన శక్తి మేరకు సేవ చేయాలనే సంకల్పంతో స్వదేశానికి రావడం జరిగిందని, ఇండియా లోనే ఒక అద్భుత మైన నాయకుడు కేటీఆర్ ను రోల్ మోడల్ గా తీసుకొని తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. కేటీఆర్ పుట్టినరోజు నాడు నిరుపేద ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో చిరునవ్వును చూడడం ఎంతో సంతోషంగా ఉందని, ఎవరికి ఏ కష్టం వచ్చినా తనను సంప్రదించవచ్చునని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అయిత శివ, రమణారెడ్డి, మాజీ కో ఆప్షన్ నెంబర్ తస్నీమ్ భాను, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కృష్ణ స్వామి, బొట్ల పోషం, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జావిద్ పాషా, నడిపెల్లి స్వామి, వీహెచ్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిగిరి రాము, వంశీకృష్ణ కొండ సురేష్, మారుపాక శ్రీనివాస్, షరీఫ్, చిగురు మల్లేష్, ఎలకలపల్లి అంజయ్య, లక్కీ రాజేందర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీలలో ఢిల్లీకి ఎంపికైన మంథని విద్యార్థులు

**సూర్య మంథని**



మంథని పట్టణానికి చెందిన జపాన్ షిటోరియా సికోకాయ్ కరాటే విద్యార్థులు జాతీయ కరాటే పోటీలకు ఢిల్లీకి ఎంపికయ్యారు. శిక్షకులు కావేటి సమ్మయ్య శిక్షణ ఆధ్వర్యంలో ఎండి తహసీన్ తైబా, బండారి మణికంఠ, పోగుల శివ సాకేత్, మారేడుగొండ రిషి, విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను షిటోరియా షికో కాయ్ కరాటే ఇండియా అధ్యక్షులు పి. భరత్ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ షిటోరియు శికో కాయ్ కరాటే రిప్రజెంటివ్ పాలకుర్తి పాపయ్య, కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటిపల్లి సమ్మయ్య, మల్యాల రామస్వామి, ఇన్స్ట్రక్టర్స్ నాగేల్లి రాకేష్, జడగల శివాని, కావేటి శివ గణేష్, మెట్టు హాసిని, శ్వేత నందన, టి హర్షిని, విష్ణు హర్షవర్ధన్‌లు అభినందించారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బనకచర్లపై అవగాహన

**సూర్య- సుల్తానాబాద్**



బనక చర్ల ప్రాజెక్టు పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేస్తున్న జలదోపిడీకి అరికట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రాజోజుల శివ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. బిఆర్ ఎస్ మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లతో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జల దోపిడీపై ఆయా గ్రామాల ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు గాజుల అరుణ్, మనోజ్ సాయి, సురేష్, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల శ్రమదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ రామారావు జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆచరణతో బిఆర్ఎస్ నాయకులు కమాన్పూర్ బస్టాండ్‌ను శుభ్రపరచి శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగగా బిఆర్ఎస్ నాయకులు గుర్రం లక్ష్మీమల్లు, పోలుదాసరి సాయికుమార్, ఎండీ. మొకీద్, ఎలబోయిన రాంమూర్తి, తోట రాజ్ కుమార్, రాపెల్లి రవిలు పాల్గొన్నారు.

## ఘనంగా కెటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య ధర్మారం**

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం గురువారం ధర్మారం మండలం శాఖ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడారం ఫ్యాక్స్ ఛైర్మెన్ ముత్యాల బలరాం రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు రచూరి శ్రీధర్ మాజీ సర్పంచ్ జితేందర్ రావు గుర్రం మోహన్ రెడ్డి బుచ్చిరెడ్డి, రామారావు, పాకాల రాజయ్య, తుమ్మల రాంబాబు, రఫీ, పాక వెంకటేష్, కంపెల్లి చెంద్ర శేఖర్, ఆవుల వేణు, ఆవుల శీను, అపర్ణ, మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



# సాధారణ ప్రసవాలు పెంచాలి...

## - జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని జిల్లా వైద్యాధికారి డా.ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా వైద్య అధికారి కార్యాలయంలో జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్, వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్, సూపరిండెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ గవర్నమెంట్ ఆసుపత్రిలో జరిగిన ప్రసవాలలో సిజేరియన్ సెక్షన్లలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే 75.1%తో మొదటి స్థానంలో ఉందని, కచ్చితంగా దీనిని తగ్గించి సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. వీలైనంత వరకు గర్భవతులను మంచి ఆహారం తీసుకుంటూ యోగా వంటి ప్రక్రియలతో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జరిగే మూడు నెలల్లో 90 శాతం గవర్నమెంట్ డెలివరీలను ప్రోత్సహించాలని సిబ్బందికి ఆదేశాలను జారీ చేశారు. జగిత్యాల



కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఆసుపత్రిలలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి డెలివరీకి దగ్గరగా ఉన్న మూడు నెలల గర్భవతుల లిస్టును సేకరించి, ఫోన్ ద్వారా వారిని సంప్రదించి ,వారు రాగానే అన్ని సౌకర్యాలతో హాస్పిటల్లో అడ్మిట్ చేయడానికి సిబ్బందిని కేటాయించామని తెలిపారు.అదేవిధంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ వందరోజుల కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి బారిన పడే అవకాశం ఉన్నటువంటి వల్నరబుల్ పాపులేషన్‌లో అందరినీ స్క్రీన్ చేసి అవసరమైన వారికి తెమడా పరీక్షలు, ఎక్స్ రేలు తీయించవలసిందిగా టీబీ సిబ్బందిని ఆదేశించారు. ఇందుకుగాను ట్రాన్స్పోర్ట్ కోసం ఆర్బిఎస్కె వెహికల్స్ కానీ, 102 వెహికల్స్ను గాని వాడుకోవాల్సిందిగా ఎస్టీఎస్లకు సూచించారు. ఎనిమిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా రిఫర్ చేయబడిన క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం జగిత్యాల ఆసుపత్రిలో ఒక గైనకాలజిస్ట్‌ను కేటాయించవలసిందిగా సూపరిండెంట్ను కోరారు. అనంతరం నూతనంగా సూపరిండెంట్‌గా నియామకమైనటువంటి డాక్టర్ ఎం.జి.కృష్ణమూర్తిని శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, జి.జి.హెచ్ సూపరిండెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, ఆర్ ఎం ఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు, డి సి హెచ్ డాక్టర్ వి రామకృష్ణ, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెన్స్ డాక్టర్ సాజిద్ అహ్మద్, డాక్టర్ సునీత రాణి, డాక్టర్ శశి కాంత్, డిపిఓ రవీందర్, ఆరోగ్య విద్యా బోధకులు కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, డి పి పి ఎం హరీష్, సూపర్వైజర్స్ మురళీ, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు ఎన్నికలపై యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ

**సూర్య కోరుట్ల రూరల్**

పట్టణంలో గురువారం రోజున స్థానిక సంస్థలు ఎన్నికలపై నియోజకవర్గ కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కోరుట్ల పట్టణ,మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ పాలొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ముందుండి అత్యధిక స్థానాలు కైవసం చేసుకునే దిశగా అడుగులు వేయాలని తెలిపారు.యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి కీలకమని, పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. రానున్న ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు పోటీ చేసే దిశగా కోరుట్ల నియో



జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుతో సంప్రదింపులు జరిపి, యువజన కాంగ్రెస్ నాయకులను సర్పంచులుగా ఎంపీటీసీలుగా కౌన్సిలర్లుగా గెలిపించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు తమరు నిర్వహించే, పాల్గొన్న కార్యక్రమాలను ఐవైసీ ఆప్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ నాయకులకి 20% సీట్లు కేటాయించే విధంగా కృషి చేస్తానని అన్నారు. కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ మాట్లాడుతూ కోరుట్ల మండలంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో స్థానిక సంస్థల సమీక్ష సమావేశం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇదేవిధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు అందరూ సమిష్టిగా ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామంలో జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ, కోరుట్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిలు కరిపెల్లి అజయ్, కాశిరెడ్డి వెంకటరెడ్డి, కోరుట్ల మండలం ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, ప్రధాన కార్యదర్శి కడకుట్ల నాగరాజ్, కోరుట్ల పట్టణ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి రిజ్వాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు రసత్ పాషా, సుమన్, అక్షయ్, జాగర్ల మహేష్, ఎం ఏ నజీబ్, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలు పథకాలపై అవగాహన

**సూర్య గొల్లపల్లి**



ఉద్యాన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని బిబి రాజుపల్లి గ్రామంలో రైతులకు గురువారం ఆయిల్ పామ్ సాగు వివిధ ఉద్యాన పంటలు-పథకాలపై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యాన కార్యాలయం నుండి జిల్లాకు పర్యవేక్షక అధికారిగా నియమింపబడిన డిప్యూటీ డైరెక్టర్ శేఖర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ/-లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు.జిల్లా ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగులో ఉన్నాయని బుగ్గారం మండలంలోని యశ్వంతరావు పేట గ్రామంలో సెప్టెంబర్ 4 న ఫ్యాక్టరీ శంకస్థాపన చేస్తునరని తెలిపారు. ఆయిల్ పామ్‌లో అరటి, బొప్పాయి, వక్క, కోకో వంటి అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు.ఉద్యాన అధికారి స్వాతి మాట్లాడుతూ ఆయిల్ పామ్ తో పాటు మామిడి, అరటి, బొప్పాయి, జామ, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ వంటి పండ్ల తోటల పెంపకానికి సబ్సిడీ అందిస్తున్నామని, ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో వంశీ,లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్, క్షేత్ర సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**సూర్య గంభీరావు పేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో మహానంది అవార్డు గ్రహీతలకు గురువారం ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల హైదరాబాదులో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్, మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్ చారి లు మహానంది అవార్డు లు అందుకున్నారు. గురువారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇద్దరిని శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ప్రధాన కార్యదర్శిలు తొట్ల మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, సీనియర్ నాయకులు గంట అశోక్, గుర్రపు నాగరాజు గౌడ్, పత్తి స్వామి, లక్ష్మంపురం రాజ్ గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, దేవేందర్ యాదవ్, నర్సింలు, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ బావుట ఎగురవెయ్యాలి

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు

**సూర్య,రాయికల్**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయ బావుట ఎగురవెయ్యాలనీ పార్టీ జిల్లా అధ్యక్షుడు డా.రాచకొండ యాదగిరి బాబు అన్నారు.జిల్లా పార్టీ ఆదేశాల మేరకు బీజేపీ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,జిల్లా కన్వీనర్ వడ్డెపెల్లి శ్రీను,పార్లమెంట్ కో కన్వీనర్ సాధశివం, మండల ప్రభారీ రాగిల్లా సత్యనారాయణ పాల్గొని దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేసి బిజెపి సత్తా చూపాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయ బావుట ఎగురావేస్తామని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి సాయిరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి,పాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి,మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,బూత్ అధ్యక్షులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలువురి కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**



మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు.మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ముస్కు రాజమ్మ,జీకూరి లక్ష్మి,కట్కాపూర్ గ్రామంలో చింతల పెల్లి అంతమ్మ అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను అలాగే మూట పెల్లి గ్రామంలో ఏనుగు సురేష్,ఏనుగు వర్షినిలకు శస్త్ర చికిత్సలు జరగగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,మండల నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,మండ రమేష్,సుధాకర్ రెడ్డి జక్కుల సాగర్,ఎల్లలా రాజేందర్,ఏలేటి రాజేందర్, కడుక రాజ్,హరీష్,విష్ణు,ఏనుగు హనుమన్లు, గంగాధర్,చినరాజరెడ్డి,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య,రాయికల్**




బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు రాయికల్ మండల,పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాయికల్ మండల కేంద్రంలో బి.ఆర్.యస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, కో ఆర్టినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయి కుమార్, కన్నక మహేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు రాజేందర్ గౌడ్, నీరటి శ్రీను, చంద్రశేఖర్, నాయిని శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీరాముల సత్యనారాయణ,రమాపతిరావు,లింగం గౌడ్,సంతోష్ రావు,సత్యం గౌడ్,కంటే గంగారం,అలుపట్ల లక్ష్మణ్, కొత్తపల్లి ప్రసాద్,భూక్య లక్ష్మీ,నీలి గంగన్న, రాం చంద్రం,వినోద్,మహేష్,భూపతి హరిష్,రవీందర్,భూక్య శంకర్, సురేష్, లక్ష్మణ్,దారవత్ శ్రీను,అజ్జు,గంగాధర్,చిన్న,లక్ష్మీ నారాయణ రజినికాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం ఇంటిముందు ఆడుకుంటున్న మైలి మహానిషి (9)బాలుడుపై వీధి కుక్కలు దాడి చేశాయి. గాయపడ్డ బాలుడుని తల్లిదండ్రులు సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ఈ విద్యా సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

## - అన్ని పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నాం
## - జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తాం
## - విద్యార్థులకు బ్యాగుల బరువు తగ్గించాలి - విద్యాశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని, జిల్లా యంత్రాంగం తరపున ఎటువంటి సహకారమైన అందిస్తామని, ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను ఆశిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు వయసుకు మించిన బ్యాగుల భారం మోస్తున్నారని, గంగాధర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న విధానం ద్వారా బ్యాగుల బరువు తగ్గించాలని సూచించారు.



పాఠశాలలో ఖాళీగా ఉన్న అన్ని గదులను ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న గదుల్లో డైనింగ్ హాల్, గ్రంథాలయం, కంప్యూటర్ గది, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ గది, సైన్స్ ప్రయోగశాల వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, భవిత కేంద్రాలకు అదనంగా ఉన్న తరగతి గదులు కేటాయించాలని సూచించారు.



జిల్లాలో విద్యా శాఖలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా ప్రతి విద్యార్థి విభిన్న రంగాల్లో రాణించేలా చూడాలని తెలిపారు. స్నేహిత, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను నియమించాలని, ఇంగ్లీష్ క్లబ్ ప్రతి స్కూల్లోనూ అమలు చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలను సందర్శించి ల్యాబ్ తీరు పరిశీలించాలని జిల్లా సైన్స్ అధికారిని ఆదేశించారు. పాఠశాలలో విటమిన్ గార్డెన్ లపై దృష్టి పెట్టాలని అన్నారు.తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేస్తూ పిల్లల ప్రగతిని వారికి తెలియజేయాలని, బుధవారం బోధన కార్యక్రమం ద్వారా విద్యార్థులను చదివించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఓపెన్ స్కూళ్లలో అడ్మిషన్లు పెంచాలని సూచించారు. ముఖ గుర్తింపు హాజరు శాతం పెంచాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కురి శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## అల్గునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

**సూర్య తిమ్మాపూర్**



అలుగునూర్ లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలో కంప్యూటర్లను, పలు డిజిటల్ వస్తువులను నిరుపయోగంగా ఉంచడం పట్ల పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సౌకర్యాలను, వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని, జిల్లా యంత్రాంగం తరపున కూడా వీలైనంత సహకారం అందిస్తున్నామని అన్నారు. అయినప్పటికీ నిర్వహణ సరిగా లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.పాఠశాలలోని అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. గ్రంథాలయానికి, కంప్యూటర్, డైనింగ్ హాల్, ల్యాబ్ వంటి వాటికి వేరువేరుగా గదులను ఉపయోగించుకోవాలని సూచించారు.  స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్ లను ఖాళీగా ఉన్న గదుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించేలా చూడాలని, క్రమశిక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

## సమ్మక్క సారక్క గద్దల వద్ద నీటి చేరికపై ఎమ్మెల్యే, కమిషనర్‌కు విజ్ఞప్తి

**సూర్య కరీంనగర్**



స్థానిక హౌసింగ్ బోర్డు ప్రాంతంలో గల సమ్మక్క-సారక్క గద్దల వద్ద వర్షాల వల్ల నీరు చేరడం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఉత్సవాల నిర్వాహకులు గమనించి, తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ, జిల్లా ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు.ఉత్సవ సమయానికి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలనే ఉద్దేశంతో నిర్వాహకులు ఈ సమస్యపై స్పందించి అధికారులను కోరినట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి త్వరిత చర్యలు తీసుకోవాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని వల్భాపూర్, నర్సింగాపూర్, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాలను గురు వారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వల్భాపూర్ గ్రామానికి చెందిన తాటిపల్లి సంజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, నర్సింగాపూర్ గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి అత్తమ్మ మరణించగా అలాగే రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుఖాసి యాదగిరి ప్రమాదం జరిగింది. వీరి కుటుంబాలను వెంకట్ పరా మర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ మండల అధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డి, డైరెక్టర్ రషీద్, ఉపేందర్ రెడ్డి,  శీలం సురేందర్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, జడల శ్రీకాంత్, సదయ్య, గట్టయ్య, అడిగొప్పుల సంపత్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం మండల తహసిల్దార్ కార్యాలయా లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తు లను వేగంగా పరిష్కరించాలని అన్నారు. ఆదివారం నాటికి ప్రతి దరఖా స్తుకు నోటీస్ జనరేట్ చేయాలని, ప్రతి రోజూ కనీసం 20 దరఖాస్తులు డిస్పోస్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజయ్య, డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య, హుజురాబాద్**




జ్యోతిష్య పండితులు గూడ జగదీశ్వర్ శర్మ జన్మదినం సందర్భంగా గురు వారం హుజురా బాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాసవి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆయన జ్యోతిష్యంతో ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడని, అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు భక్తులకు బోధనలు చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు గందె శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, గర్రెపల్లి శ్రీనివాస్, హరి శంకర్, కొయ్యడ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన కరీంనగర్ రీజనల్ మేనేజర్

**సూర్య కరీంనగర్**

ధర్మపురి శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్.సి.,ఎస్.టి.,మైనిరిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖామంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని కరీంనగర్‌లోని వారి స్వగృహములో కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి.రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ రాజుకి ధర్మపురి నియోజకవర్గంలో ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన బస్సులను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.రీజనల్ మేనేజర్ వెంట కరీంనగర్ రీజియన్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్. భూపతిరెడ్డి, కరీంనగర్-2 డిపో మేనేజర్ ఎం. శ్రీనివాస్ వున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం

**సూర్య కరీంనగర్**



వావిలాల పల్లె రామాలయంలో పునర్వసు నక్షత్రం సందర్బంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగినది. కళ్యాణం తర్వాత ఉప్పుల అరుణ హన్మాండ్లు భక్తులకు తదియారాదన ఏర్పాటు చేసినారు.ఈ స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న వారు 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు, ఆలయ



ప్రెసిడెంట్ మేచినేని అశోక్ రావు, పబ్బకైలష్ ఆలయ జెనరల్ సెక్రటరీ బీ.వి రావు సుమతి. పద్మ వెంకటేశం, అశోక్ రావు నరేందర్ రావు, మేచినేని పవన్ తదితరులు పాల్గొనారు.

## కరీంనగర్ కబడ్డీ క్రీడాకారులు ఇంటర్నేషనల్ స్టార్లుగా ఎదగాలి

**- జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్**

జిల్లా కబడ్డీ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ, ప్రభుత్వ సహాయంతో ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. గురువారం కొత్తపల్లిలో బీచ్ ఇండియన్ కబడ్డీ ఛాంపియన్షిప్‌కు ఎంపికైన సాయిప్రియతో పాటు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న వర్ష, దిలీప్, పవన్, అజ్జు తేజ, సుజ్జిలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కబడ్డీ క్రీడకు పూర్వ వైభవం తీసుకురావాలని, యువ క్రీడాకారులకు తగిన వసతులు, శిక్షణ కల్పించేందుకు స్పోర్ట్స్ అథారిటీతో సమన్వయం చేస్తానని తెలిపారు. క్రీడాకారుల ప్రతిభను తీర్చిదిద్దడంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు చెన్నడి అమిత్ కుమార్, వైస్ చైర్మన్ సిహెచ్ సంపత్



## డీఎస్పీ మహేష్ బాబు కుటుంబాన్ని పరామర్శించిన వినోద్ కుమార్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణం హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త ఇటీవల మృతి చెందిన డీఎస్పీ మహేష్ బాబు కుటుంబాన్ని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎంఎల్సీ నారదాసు లక్ష్మణరావుతో కలిసి గురువారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. హుజురాబాద్ ఏసీపీ మాధవి కుటుంబ సభ్యులను కరీంనగర్ పట్టణంలో గురువారం పరామర్శించారు . ఇటీవల గుండెపోటు తో మరణించగా డీఎస్పీ మహేష్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.



# భర్తను హతమార్చిన భార్య

## - భర్తను చంపడానికి సుపారి

## -వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘు చందర్



**సూర్యమల్యాల :01**

భర్తను చంపడానికి భార్య సుపారి ఇచ్చి మరి హతమార్చింది. మెట్ పల్లి గంజాయి కేసులో పట్టుబడ్డ నిందితులను విచారించగా ఆసక్తికర విషయాలు వెలుగు వచ్చినట్టు కొండగట్టులో లభ్యమైన కాలిన మగ కేసు వివరాలను గురువారం మల్యాల పోలీస్ స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశంలో డి.ఎస్.పి రఘు చందర్ వెల్లడించారు. తెలిపిన వివరాలు ప్రకారం 2023 మార్చ్ 14వ తారీకు ముత్యంపేట గ్రామ వీఆర్ఏ అజీముద్దీన్ కొండగట్టు శివారులోని టేకు తోట ఎదురుగా ఉన్న కాలి స్థలంలో ఒక గుర్తు తెలియని మృతదేహం కాలి ఉన్నట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని మల్యాల పోలీసులు విచారణ చేపట్టారు. ఇది ఇలా ఉండగా గత వారం రోజుల క్రితం మెట్టుపల్లి పోలీసులు గంజాయి తరలిస్తున్న వ్యక్తులను పట్టుకొని విచారిస్తున్న సమయంలో కొండగట్టు లోని హత్యకు సంబంధించిన ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. మృతుడు సింగం నడిపి గంగాధర్ మెట్ పల్లి కి చెందిన వ్యక్తి నీ హత్య చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. సింగం సంధ్య భర్త నడిపి గంగాధర్ తాగుడుకు బానిసగా మారి పిల్లలని తనను శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గుర్తిస్తూ రోజు గొడవపడేవాడు. ఇట్టి విషయాన్ని సింగం సంధ్య భర్త సొంత అన్న కొడుకు అయిన గ్రహీతకు అతని తల్లి మమతకు చెప్పగా ఇంట్లో మంచిగా ఉండాలని చెప్పిన తనలో మార్పు రాలేదు. అయితే తన భర్త వల్ల తమ జీవితాలు నాశనం అయితాయని భావించిన సంధ్య తన భర్తను హతమార్చాలని గ్రహీతకు చెప్పగా తాను ?4,000 రూపాయల సుపారి ఇస్తే మిగతా వ్యక్తులను తీసుకువస్తానని చెప్పడం జరిగింది. అనుకున్న ప్లాను ప్రకారం గ్రహీత్ తన స్నేహితులు అబ్దుల్ అప్సర్, పవన్, చేన్న నిఖిల్,సింగం సంధ్య ,సింగం మమత ఒక కారు అద్దెకు తీసుకొని మృతుడిని ఎక్కించుకొని కొండగట్టు వద్దకు వచ్చి మద్యం తాగించారు. మద్యం మత్తులో ఉన్న మృతుడిని అక్కడ చెత్తలో ఉన్న వైర్ల సహాయంతో మెడకు చుట్టి లా గారు అయినా ప్రాణం పోకపోవడంతో టీవీ అద్దం పగలగొట్టి దానితో మెడ కో సారు. మృతుడి ప్రాణం పోయిందని నిర్ధారించుకొని ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు శవాన్ని ఎవరు గుర్తించకుండా అక్కడ ఉన్న చెత్త నంతా శవం మీద వేసి తగలబెట్టారు. వచ్చిన అదే కారులో మెట్ పల్లి తిరిగి వెళ్ళిపోయారు. అప్పటినుండి సింగం సంధ్య ను తన భర్త గురించి ఎవరు అడిగినా తన భర్త తాగుబోతోడు మమ్మల్ని వదిలి పెట్టి ఎక్కడికో వెళ్లిపోయాడు అని మాయమాటలు చెబుతూ వచ్చింది. కాగా నిందితులు సింగం గ్రాహిత్, అబ్దుల్ అప్సర్, చేన్న నిఖిల్ లను గంజాయి కేసులో మెట్ పల్లి పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. పవన్ అనే నిందితుడు చంచల్ గూడ జైలులో వేరొక కేసులో శిక్ష అనుభవిస్తుండగా సింగం మమత చనిపోయింది. ప్రధాన నిందితురాలైన సింగం సంధ్యను రిమాండ్ కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో మల్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ నీలం రవి మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్, తదితరులు ఉన్నారు.



# ప్రతి పాఠశాలలో గ్రంథాలయం తప్పనిసరి

## - రోజు 45 నిమిషాలు పుస్తకం చదివేందుకు కేటాయించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య తిమ్మాపూర్**

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, విద్యార్థులు పుస్తకం చదువుకునేందుకు ప్రతిరోజు 45 నిమిషాల సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ టీచర్ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఒక గదిని గ్రంథాలయానికి కేటాయించాలని, గది ఖాళీ లేని పక్షంలో ఒక కార్నర్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లలతో ప్రతిరోజు న్యూస్ పేపర్, ఆదర్శవంతమైన వ్యక్తుల పుస్తకాలు, సైన్స్, కథలు చదివించాలని, ఇందుకు 45 నిమిషాల సమయం కేటాయించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి విద్యార్థి పై దృష్టి పెట్టి అన్ని సబ్జెక్టుల్లో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని తెలిపారు. తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి పిల్లల ప్రగతి నివేదికను వారికి వివరించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న విద్యార్థి తప్పనిసరిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే చేరే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి వీ శ్రీనివాస్ ఉన్నారు.

# సకల శుభాల సంరంభం దివ్య శ్రావణమాసం

**సూర్య కోరుట్ల రూరల్**

అన్ని పవిత్ర దినాలు కావడంతో వ్రతాలు ,పవిత్రత్సవాలు, కృష్ణాష్టమి వేడుకల కోసం జిల్లాలోని పలు ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం శైవవైష్ణవ కోవెలలో ఇంటింట శ్రావణ శోభ కనిపిస్తుంది. అయితే ఈ మాసంలో వచ్చే ప్రతి శుక్రవారానికి ఓ విశిష్టత ఉందని అందుచేత మహిళలు ఈరోజును ఎంతో పవిత్రమైన దినంగా భావిస్తారని ఆయన తెలిపారు.నుంచి శ్రావణమాసం మహిళలు శ్రావణ లక్ష్మీ వ్రతాలను ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో చేయడానికి సిద్ధమవుతున్నాము.ఈ నెల మొదటి శుక్రవారం కావటంతో ఇళ్ళలో , ఆలయాల్లో శ్రావణ , లక్ష్మీ పూజలు చేసెందుకు సర్వం సిద్ధం

**- నోముల మాసం శ్రావణం**

పురోహితులు శ్రావణమాసాన్ని నోముల మాసంగా అభివర్ణిస్తారు శ్రావణంలో మంగళ గౌరీ వ్రతం వరలక్ష్మి వ్రతాలను ఆచరిస్తారు మంగళ గౌరీ వ్రతాన్ని శ్రావణంలో వచ్చే ఏ మంగళవారమైన చేయవచ్చు ఈ వ్రతాన్ని యువతులు పెండ్లైన ఏడాది తర్వాత ఆచరిస్తారు వరలక్ష్మి వ్రతాన్ని పౌర్ణమి కి ముందు వచ్చే శుక్రవారం రోజు జరుపుకుంటారు ఈ వ్రతాన్ని జీవితాంతం ఆచరిస్తారు



**- శ్రావణంలో ముఖ్యమైన పండుగలు-**

శ్రావణమాసం అంతా పండుగల సందడి ప్రారంభమవుతుంది గోదాదేవి తిరునక్షత్రం నాగుల పంచమి , వరలక్ష్మీ వ్రతం రాఖీ పండుగ అదే రోజు జంధ్యాల పౌర్ణిమ హయగ్రీవ జయంతి శ్రీకృష్ణ జన్మాష్టమి వంటి ముఖ్యమైన పండుగలు శ్రావణంలో రానున్నాయి ఐదవ శుక్రవారంతో శ్రావణమాసం ముగుస్తుంది శ్రావణం పూర్తయిన వెంటనే భాద్రపద మాసం ఈ ఏడాది వినాయక చవితి తో ప్రారంభం కానుంది

**- శ్రావణమాసానికి అత్యంత ప్రాధాన్యం.**

సకల శుభాలను ఓసదే శ్రవణం జ్ఞాన సిద్ధిని అందిస్తుంది హరిహర బేధం లేదని నిరూపించే శ్రావణమాసంలో వైష్ణవ ఆరాధన తో పాటు మహాశివునికి పెద్ద ఎత్తున రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు ముఖ్యంగా వివాహాది శుభకార్యాలకు ఈ శ్రావణమాసంలో అత్యధికంగా మంచి ముహూర్తాలు ఉన్నాయంటున్నారు పండితులు

**- ఈనెల 28నుంచి ముహుర్తాలు షురు.**

నుంచి ముహూర్తాలు అత్యధికంగా ఉన్నాయి అటు పురోహితులకు ఇటు కళ్యాణ వేదికలకు మంచి లాభసాటిగా ఉండే రోజులు అని చెప్పవచ్చు ఈ మాసంలో వ్రతాలతో పాటు పెళ్లిళ్లు గృహప్రవేశాలు శుభకార్యాలకు అనుకూలమైన మాసం కావడంతో కావడంతో హిందువులుశుభకార్యాలు నిర్వహించుకోవడానికి ప్రజలు కృత లక్ష్యంతో ఉంటారు.

# కారు ఢీ కొని భార్యభర్తలకు తీవ్ర గాయాలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికీ చెందిన భార్యభర్తలు గడుగు లచయ్య(55), అంజలి(50)లకు గురువారం కారు ఢీ కొని తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం లచ్చయ్య, అంజలి వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వెలుతుండగా గుమ్లాపూర్ నుండి రామడుగు వెళుతున్న గుమ్లాపూర్ గ్రామ వ్యక్తి కి చెందిన కార్ ఢీ కొట్టడంతో ఇరువురికి తలకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి.వెంటనే గమనించిన స్థానికులు క్షతగాత్రులను ఆటోలో చికిత్స కోసం కరీంనగర్ కి తరలించారు.అయితే ఈ రోడ్డు ప్రమాదం పై ఎలాంటి పిర్యాదు అందలేదని పోలీస్‌లు తెలిపారు.

# పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి

## - పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య, వీణవంక**

పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ పోలీస్ సిబ్బందికి సూచించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ గురువారం వీణవంక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ, వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆవుల తిరుపతి కమీషనర్ కు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అంతేకాకుండా వీణవంక మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని 6 నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 40 మంది విద్యార్థులకు పోలీస్ తరపున గొడుగులను అందజేశారు. కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించి, సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకొని హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సిసిటిఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా మండల పరిధిలోని రద్దీ ప్రాంతాలు, ముఖ్యమైన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన (10) సిసి కెమెరాలను పోలీస్ స్టేషన్ లో పోలీసు కమీషనర్ ప్రారంభించారు. వాటి ఏర్పాటుకు కృషి చేసినందుకు ఎస్ఐ ఆవుల తిరుపతిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు వినియోగించే సిసిటిఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టిఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సిఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సిడిఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారి విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామాల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని,




రికార్డు నిర్వహణ, సిసిటిఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్, పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఎస్ఐ ఆవుల తిరుపతి, అతని సిబ్బందిని పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ, ఎస్ఐ తిరుపతి లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ట్రాప్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

## - సమస్యల పరిష్కారానికి ముందుంట - కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

వివిధ పథకాలతో ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాదరణను చూసి రక్షణ కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బిజెపి ట్రాప్ లో పడ్డారని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని బస్టాండ్ ను ఆయన సందర్శించి ప్రయాణికుల ఇబ్బందులను అడిగి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్ స్టాండ్ లో ఉన్న పలు సమస్యలను సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పరిష్కరిస్తానని తెలిపారు. మహాలక్ష్మి పథకం పెట్టిన తర్వాత ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత టికెట్ లను ఇచ్చామని, 6,800 కోట్ల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని, ఇదొక చరిత్ర అని అన్నారు. హుజురాబాద్ డిపో పరిధిలో దాదాపు 1,34,02,821 మందికి సుమారు 53 కోట్లు ప్రయాణ ఛార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపెట్టింది అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని, విమర్శించనవారే కితాబు ఇస్తున్నారని అన్నారు. మహిళలను ఆర్థికంగా చేయూత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మహిళా సంఘాలకు బస్ నడుపుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం నుండి కల్పించామని అన్నారు. దళిత బంధు



విషయంలో కౌశిక్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని, ఉప ఎన్నికల సమయంలో ప్రారంభమైన దళిత బంధు పథకం హుజురాబాద్ నియోజకవర్గంలో అందరికి ఇవ్వకుండా కౌశిక్ రెడ్డి కుట్రలు చేశారని అన్నారు. ప్రభుత్వ విప్ గా, ఎమ్మెల్సీ గా ఉండి ఆనాడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు. కేవలం ఓట్ల రాజకీయం కోసం వారిని వాడుకున్నారే తప్ప వారి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోపే దళిత సంఘాల నాయకులకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై పలు దఫాలు చర్చించగా గత జనవరిలో ఫ్రీజింగ్ ఎత్తివేశామని, ప్రభుత్వంలో ఉండి చేయలేక ఇప్పుడు మా ప్రభుత్వం చేస్తుంటే కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని, దళితులు ఎవరు అధైర్యపడిద్దని, ఆలస్యమైన అర్హులైన ప్రతి లబ్ధిదారునికి దళిత బంధు నిధులు అందజేస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మింగుడు పడడం లేదని, అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఇల్లు అయినా హుజురాబాద్ పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు....? కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పంచలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో 3500 ఇళ్లను మొదటి విడతగా అందజేశామని, బేస్ మెంట్ వరకు పూర్తైన ఇళ్లకు డబ్బులు కూడా పడ్డాయని, మొదట కౌశిక్ రెడ్డి కళ్ళు పెద్దగా చేసి చూస్తే ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు కనిపిస్తాయని అన్నారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరలో మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అందిస్తామని అన్నారు. బిజెపి నాయకులు బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య జరుగుతున్న అంతర్గత పార్టీ విషయాల్లో కౌశిక్ రెడ్డి దూరడం చూస్తే బిజెపి ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడని, అందుకే బండి సంజయ్ కు మద్దతుగా మాట్లాడుతున్నాడని ప్రణవ్ ఆరోపించారు. బిజెపి, బిఆర్ఎస్ దొందూ దొందే అని, ఎలక్షన్ నుండి చెప్తున్న అని ఇప్పుడు కౌశిక్ రెడ్డి మాట్లాడడం చూస్తుంటే నిజమని తెలుస్తుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 మండలాల్లో, 2 పట్టణాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని అన్నారు. హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, హుజురాబాద్:**

ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం హుజురాబాద్ తహశీల్దార్ కే. కనుకయ్యకు ఐక్య ఉపాధ్యాయ పోరాట సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరి చాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 25 ను సవరించాలని, 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డిఏ లను సత్వరమే విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని, జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.ఎస్ భాగాస్వామ్య సంఘాల నాయకులు, డిటిఎఫ్ అపెక్స్ కమిటి నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్. చక్రధర్, మండల ప్రధాన కార్యదర్శి బి. తిరుపతి రెడ్డి, చంద్రగిరి మల్లేశం, అల్లి శ్రీనివాస్, కే. వెంకటస్వామి, వెల్పుల రత్నం, వీరన్న నాయక్, జె. విక్రమ్, సదానందం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే కొడిమ్యాల లో అర్హులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**సూర్య కొడిమ్యాల**

తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి చాలా కాలమైంది. 2018 ఎన్నికలకు ముందు చివరి సారిగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానించారు. అప్పుడు సుమారు 9 లక్షల మంది



దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తులను పరిశీలించిన అప్పటి ప్రభుత్వం.. 2021 వరకు పలు దఫాల్లో 3.11 లక్షల కార్డులను జారీ చేసింది. ఆ తర్వాత కొత్త కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోయింది. అయితే స్థానిక ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ఉన్న ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం. మంజూరి చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ఈ రోజు మధ్యాహ్నం రెండు గంటలకు కొడిమ్యాల గ్రామ పంచాయతీ ఆవరణలో పంపిణి జరుగుతుంది అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్ తెలిపారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవటంతో పేదలు అవస్థలు పడ్డారు. కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్నవారు, ఉమ్మడి కుటుంబం నుంచి వేరుపడి కుటుంబాలను ఏర్పరుచుకున్నవారు. ఇలా చాలా మంది కొత్త రేషన్ కార్డులు ఎప్పుడెప్పుడు ఇస్తారా? అని ఎదురు చూస్తున్నారు. దానికి తోడు చాలా ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. గృహలక్ష్మి వంటి పథకానికి రేషన్ కార్డు కావాలంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.అయితే కొత్తగా పెళ్లి చేసుకొన్న జంటలకు రేషన్ కార్డులు లేకపోవటంతో వారు అటువంటి పథకాలకు అనర్హులుగా మిగిలిపోయారు. అలాగే పెళ్లి తర్వాత అమ్మాయిలకు పుట్టిన ఊర్లో రేషన్ నిలిపేస్తున్నారు. అత్తగారి ఊర్లో రేషన్ కార్డులో పేరు నమోదు కాకపోవటంతో అక్కడ కూడా రేషన్ ఇవ్వటం లేదు. దీంతో చాలా మంది నష్టపోయారు. వీటిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చినట్లయింది.



# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కేటిఆర్ మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాసర్ల అనంత రెడ్డి, సందీప్ రావు, పాల రామారావు, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, సూర శ్యామ్, పారుపల్లి గుణపతి, గుర్రాల శ్రీనివాస్ లతో పాటు పెద్ద సంఖ్యలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన పాలకులకు పాలాభిషేకం

**సూర్య - కథలాపూర్**

మండల కేంద్రంలో గురువారం ప్రజా పాలన పాలకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పి సి సి కార్య వర్గ సభ్యుడు అంజయ్య, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నారయణ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు నాగరాజు లు మాట్లాడుతూ సూరమ్మ ప్రాజెక్టు కుడి-ఎడమ కాలువ నిర్మాణ పనుల భూ సేకరణ కు ప్రభుత్వం రూ: 10 కోట్లు మంజూరు చేసిందని,గడిచిన పది సంవత్సర కేసిఆర్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 37 సార్లు సూరమ్మ ప్రాజెక్టు నిర్మాణం కోసం నిరసన కార్యక్రమాలు చేసిన పట్టించుకోలేదని,ఇపుడు ఆయన కృషితో వరదల నిధులు మంజూరు చేయిస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా ప్రజా పాలన పాలకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లెడ గంగాధర్ , వెన్నారపు శ్రీహరి,ఆకుల సంతోష్, వెలిచాల సత్య నారాయణ, జవ్వాజి రవి,అంబటి రాధ కృష్ణ,షేర్ నర్స రెడ్డి, బజాజ్ మహేష్, ముదా%శీ% శేఖర్,మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

# చొప్పదండిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య,చొప్పదండి,**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెల్మశ్రీనివాస్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి, ప్రపంచంలోని దేశాల సరసన తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపేందుకు కేటీఆర్ ఎంతో కృషిచేశాడని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్ కుమార్ గౌడ్, నాయకులు మాచర్ల వినయ్, నలుమాచు రామక్రిష్ణ,గన్ను శ్రీనివాస్రెడ్డి, ఏనుగు స్వామిరెడ్డి, కొత్తూరి మహేష్, దండె కృష్ణ, గాండ్ల లక్ష్మణ్, బత్తిని సంపత్,జహీర్, మారం యువరాజ్,బీజవేణి రాజశేఖర్, కొత్తపల్లి లక్ష్మన్బాబు, పిడుగు తిరుపతి,ముద్దం కుమార్, పెద్దెల్లి అనిల్, మావూరం మహేష్, నరేష్ రావన్, నితిష్, రాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## - 475 మంది తల్లులకు కెసిఆర్ కిట్ల పంపిణీ

## - స్థానిక దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

**సూర్య, గంభీరావుపేట**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవాలయాలలో పూజలు చేసి కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.

**- రామాలయంలో ప్రత్యేక పూజలు**

**- కెసిఆర్ కిట్ల పంపిణీ**

మండల కేంద్రంలోని అతి పురాతన శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు మండల కేంద్రానికి



చేరుకుని బ్యాండ్ మేళాతో రామాలయం నుండి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు బ్యాండ్ మేళాతో వెళ్లి టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. గాయత్రి ఫంక్షన్ హాల్ లో పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం తల్లులకు కేసీఆర్ కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ గౌరినే నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట స్వామి గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంకట్ యాదవులు మాట్లాడుతూ, కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఏటా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. పేదింటి ఆడబిడ్డల కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అమలు చేసిన కేసీఆర్ కిట్ పథకాన్ని రేవంత్ సర్కార్ అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని నిలిపివేయగా ఈ జన్మదిన వేడుకల సందర్భంగా కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా బాలింతలకు కేసీఆర్ కిట్ల పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ భాగంగా మండల వ్యాప్తంగా 475 కేసీఆర్ కిట్ల పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయాకర్ రావు గంధ్యాడపు రాజు ఏడబోయిన రత్నాకర్ లింగం యాదవ్ ఏగదండి స్వామి మల్లేశం యాదవ్ కమలాకర్ రెడ్డి బాబు నాగరాజుగౌడ్ రాజేందర్ యాదిలాల్ సత్యం నారాయణ తిరుపతి దేవేందర్ లతారెడ్డి శ్రీమతితో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నిక

**సూర్య, పెద్దపల్లి**

తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నికయ్యింది. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరెపల్లి మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ అందించిన



బోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్ధాంతంతో సంఘం పని చేస్తుందని అన్నారు. ఇదే సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సెక్రటరీ జనరల్ బక్క దానయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ డిప్యూటీ సిఎం తాటికొండ రాజయ్య, అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎన్‌పిడిసిఎల్ కంపెనీ సెక్రటరీ జనరల్‌గా అరెపల్లి శ్రీనివాస్, అధ్యక్షుడిగా రామస్వామిలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ఎడిఈ రాందాస్, సుధాకర్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నాయకులు సిరిపల్లి కృష్ణ, శ్రీనివాస్, సంపత్, రవి వర్మ, కార్తీక్, మేకల నాగరాజు, పల్లె సదానందం, రమేష్, మల్లేశం తదితరులున్నారు.

# హత్యాయత్నం కేసులో నిందుతురాలికి మూడేళ్ల జైలు శిక్ష

## - వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్

**సూర్య, వేములవాడ**

హత్యాయత్నం కేసులో నిందుతురాలికి 03 సంవత్సరాల జైలు శిక్ష,1000/- రూపాయల జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ గురువారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట్ మండలం నారాయణపూర్‌కు చెందిన కోనేటి రవి,రాజమని దంపతుల కూతురు ప్రేమలత ప్రేమ వివాహం చేసుకోవడానికి బొర్రోజు జనార్దన్ కూతురు సహకరించిందనే అనుమానంతో తిప్పాపూర్ వార్డ్ వేములవాడకు చెందిన బొర్రోజు జనార్దన్ తండ్రి రగున్నాథం ఇంటికి వచ్చిన కోనేటి రవి భార్య రాజమని బొర్రోజు జనార్దన్ కూతురితో మాట్లాడతానని నమ్మించి బిల్డింగ్ పైకి తీసుకెళ్లి కిందకు తోసేసి చంపడానికి ప్రయత్నం చేయగా, బొర్రోజు జనార్దన్ కూతురికి తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. బొర్రోజు జనార్దన్ ఫిబ్రవరి 7, 2020న వేములవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ మాలకొండ రాయుడు కేసు నమోదు చేయగా, దర్యాప్తు అధికారి అయిన సిఐ వెంకటేష్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. సీఎమ్ఎస్ఐ రవీంద్ర నాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ లు కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి వాదించగా, కేసు పూర్వపాలను పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ నిందుతునికి 03 సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమానా విధించినట్లు వేములవాడ టౌన్ సిఐ వీర ప్రసాద్ తెలిపారు. పైకేసులో నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు అప్పటి ఎస్ఐ మాలకొండ రాయుడు,అప్పటి సిఐ వెంకటేష్,ప్రస్తుత సిఐ వీర ప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి, సీ ఎమ్ ఎస్ ఎస్ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసుదన్ కోర్ట్ కానిస్టేబుల్ సురేష్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

### ఘనంగా భారత్ మజ్దూర్ సంఘం70 వసంతాల వేడుకలు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



సుతారి భవన నిర్మాణ కార్మికులంతా ఐక్యంగా ఉండాలని ఆ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మూలసపు రాజన్న పిలుపునిచ్చారు. భారత్ మజ్దూర్ సంగ్ 70 వసంతాలు పూర్తిచేసుకుని 71 వ సంవత్సరంలో అడుగిడిన సందర్భాన్ని పురస్కరించుకొని సుతారి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. భారత్ మజ్దూర్ సంఘ్ వారోత్సవాల్లో భాగంగా గురువారం జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డు విద్యానగర్ సంఘ కార్యాలయంలో ఉదయం సంఘం అధ్యక్షులు మూలాసపు రాజన్న బిఎమ్ఎస్ జెండా ను ఎగరేసి కార్మిక సంఘ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ మజ్దూర్ సంఘం 1955 లో ఏర్పాటై నేటితో 70 వసంతాలు పూర్తి చేసుకుని 71వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కార్డు సంఘ సభ్యులందరికీ అందించామని ఇంకా లేబర్ కార్డు తీసుకోని కార్మికులు ఎవరైనా ఉంటే వెనువెంటనే తీసుకోవాలన్నారు. ఈ పథకం కింద కూతురి పెళ్లికి రూ.30వేలు, ప్రసవానికి రూ.30వేలు ఆర్థిక సాయం అందుతుందని, ఈ పథకం ఒక కుటుంబం లోని ఇద్దర మ్మాయిలకు వర్తిస్తుందన్నారు.సంఘ సభ్యుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6 లక్షలు, సాధారణ మరణానికి రూ.1లక్ష 30వేలు, ఆక్సిడెంట్‌లో అంగవైకల్యం చెందితే రూ.2 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు భారతపు శ్రీనివాస్, బందారి మల్లయ్య, గోలి గంగారాం, భారతపు రమేష్, దయ్యాల రాజేశం, గంగం లచ్చన్న, జిల్లాల రవీందర్, జిల్లాల పెద్దన్న, బొక్కల నర్సయ్య, చిట్ల శ్రీనివాస్, జిల్లాల ప్రభాకర్, బక్కశెట్టి రాజిరెడ్డి,వొద్నాల రాజన్న, లచ్చం, బేతి రాజన్న, భారతపు రాజన్న, భారతపు గంగాధర్, బూసి రాకేష్, దయాల రాజం తదితరులు పాల్గొన్నారు.

### దాతల సహకారంతో విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ


**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శ్రీరాంపూర్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు దాతల సహకారంతో టై,బెల్టులను ఉపాధ్యాయులు అందజేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శ్రీరాంపూర్ పాఠశాలలో "ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి- సమాజ భాగస్వామ్యం" కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ పట్టణానికి చెందిన నరెడ్ల వీరలక్ష్మీ రిటైర్డ్ ఉపాధ్యాయురాలి సహకారంతో రూ 5000 విలువ చేసే టై, బెల్టులు పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు గురువారం అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్తె రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, అన్ని సౌకర్యాలు ఉంటాయని గ్రామంలోని తల్లిదండ్రులు ఆలోచించి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మీ పిల్లల బంగారు భవితకు మార్గాలు వేయడంలో తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా సహకారం అందించిన దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సహా ఉపాధ్యాయులు విజయ్ కుమార్, శ్రీనివాస్, సుమలత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### ఏసిపిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు..

**సూర్య, పెద్దపల్లి**



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గజ్జి కృష్ణ తండ్రి గజ్జి ఐలయ్య మరణించగా గురువారం పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఏసీపీ స్వగ్రామం మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని రసూల్ పల్లిలో పెద్దపల్లికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన ఐలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో పాపయ్య గౌడ్, లక్ష్మణ్ గౌడ్,సంజీవ్ గౌడ్,మహేష్, మహేందర్ పాల్గొన్నారు.

### ఎరువుల దుకాణాలల్లో అధికారులు తనిఖీలు

**సూర్య, ఎలిగేడు**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఎరువుల దుకాణాల్లో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరానికి అనుగుణంగా యూరియా విక్రయించాలని చెప్పారు.అలాగే రైతులు కూడా పంట కాలానికి సరిపడే యూరియాను ఒకేసారి కాకుండా అవసరమున్నప్పుడు మాత్రమే తీసుకపోవాలన్నారు. యూరియాకు బదులు ద్రవరూపంలో ఉన్న నానో యూరియాని పిచికారి చేసుకొని ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు.మండలంలో సహకార సంఘాలు, ఎరువుల షాపుల్లో కలిసి 4200 బస్తాల వరకు యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు.

### ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, ఎలిగేడు**



బి.ఆర్.ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం ఎలిగేడులో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి, జన్మదిన కేకును కట్ చేశారు. స్వీట్లు పంపిణి చేసి, టపాకాయలను పేల్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి-మోహన్ రావు,నాయకులు పోచాలు, వినోద్, చంద్రగిరి రాజయ్య, మల్లేశం, కుమార్, తిరుపతి రెడ్డి, రమేష్, పెద్ది సమ్మయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 20వేల మంది నివాస యోగ్యంగా అర్బన్ కాలనీ

## - మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు

**సూర్య జగిత్యాల:**

ఇందిరమ్మ అర్బన్ హౌసింగ్ కాలనీ ప్రాజెక్టు 20వేల మందికి నివాస యోగ్యంగా మార్చేలా అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించేందుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మౌలిక వసతుల కల్పన కోసం 34 కోట్లను మంజూరు చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల అర్ డి వో కార్యాలయం లో అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీ మౌలిక సదుపాయాల కల్పన పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మౌలిక వసతుల కల్పన కోసం 34 కోట్లను మంజూరు చేయగా నీళ్లు, నీళ్ల ట్యాంకులు,



డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంకులు, కరెంటు,స్తంభాలు, మెయిన్ రోడ్డు లు తదితర వసతుల కోసం పనులు చేయడం జరిగిందని తెలిపారు. 4520 ఇండ్ల కోసం అక్కడ నివసించే ప్రజలకు అత్యవసర మౌలిక సదుపాయాల కల్పనకు నిత్యం కృషి చేస్తున్నామని వెల్లడించారు. విలీన ప్రాంతాలకు,అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు ఇటీవల మంజూరు చేయగా ఈ నిధులతో హాస్పిటల్, స్కూల్స్, కమ్యూనిటీ హాల్, పోలీస్ స్టేషన్ ,బస్టాండ్, అంగన్వాడి కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, పార్కులు, ఓపెన్ జిమ్ ,ఇలా అనేక సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రాథమిక సదుపాయాల కల్పనకు అవసరమైన స్థలాన్ని అధికారులు గుర్తించాలి. ప్రజలకు అనువైన స్థలంగా ఉండాలీ అన్నారు. సి డి ఎం ఏ ద్వారా అనుమతి రాగానే త్వరలోనే టెండర్లు కూడా పిలవడం జరుగుతుందని,అధికారులు ఆదిశగా పనులు చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో అర్ డి వో మధు సూధన్, హౌసింగ్ పిడి ప్రసాద్, కమిషనర్ స్పందన, తహసిల్దార్ రామ్మోహన్, డి ఐ సర్వే విఠల్ రావ్ డి ఈ మిలింద్, ఎ ఈ లు అనిల్, శరన్,ఎస్.కె కన్సల్టెన్సీ రంగారెడ్డి,రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**

దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం దివ్యాంగుల స్వయం ఉపాధి పథకానికి సంబంధించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ.3 లక్షల విలువైన చెక్కులను లబ్ధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందినీ వారు తమ జీవనోపాధిని స్వయంగా నిర్మించుకునేలా చేయడమే ఈ పథకాల ఉద్దేశ్యమని అన్నారు. దివ్యాంగులు సామాజిక, ఆర్థిక రంగాల్లో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వారు సాధికారతకు దారితీసే ప్రగతి పథంలో ముందుకెళ్లాలనీ సూచించారు. అర్హులైన వారికి ఈ పథకం వర్తించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య రుద్రంగి**

మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని గురువారం రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు.దేగావత్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి, బీఆర్ఎస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం గిఫ్ట్ ఏ స్మార్ట్ కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ పంపించిన కేసీఆర్ కిట్లను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, నరేష్నాయక్, చెప్యాల గణేష్, సుందర్ నాయక్, భూమానాయక్, దుబ్బ రవి, మాడిశెట్టి ఆనందం, అల్లూరి గంగారెడ్డి, కాదాసు లక్ష్మణ్, బోయిని చంద్రయ్య, ఉప్పులూటి గణేష్, కొడగంటి శ్యామ్, గొల్లెం నర్సింగ్, గెంట్ ప్రశాంత్, కె. దేవేందర్, పెద్దులు, గంగారెడ్డి, గంగాధర్, మణిదీప్లతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.






### ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**


బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పల్లె మీద కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేస్తూ వేడుకలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో చూపించిన స్పూర్తి యువతకు ఆదర్శమన్నారు. రానున్న రోజుల్లో ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు జరుపుకోవాలని, మరిన్ని అత్యున్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందే అంతవరకు, విశ్రమించకుండా ప్రజలను చైతన్య పరుస్తూ కేటీఆర్ ఆధ్వర్యంలో కృషి చేస్తామని శేఖర్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో శతారాజు యాదగిరి, రామంచ గోపాల్ రెడ్డి ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ,పిట్టల మధు,అడప శ్రీనివాస్, ఎడ్ల సతీష్, నెల్లి మురళి, బోడ శేఖర్, పిండి సందీప్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడింది

**- స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి**

**సూర్య - మానకొండూర్**

కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదంటూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల్ల ఆంజనేయులు అన్నారు.మానకొండూరు మండల కేంద్రంలో గురువారం బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీరెడ్డి ఆధ్వర్యంలో మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల్ల ఆంజనేయులు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటు పడిందన్నారు.రేవంత్ రెడ్డి సర్కారు మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదు అని అన్నారు. ప్రజలు బిజెపి వైపే ఉన్నారని కార్యకర్తలందరూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈసారి ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, రాపాక ప్రవీణ్, బొంగోని శ్రీనివాస్ గౌడ్,అంబటి తిరుపతి రాజు, రావుల శంకరాచారి,మియాపురం లక్ష్మణచారి, మండల నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.






### ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 14వ వర్థంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ వొడితల రాజేశ్వర రావు 14వ వర్ధంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యు నిగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా ఈ ప్రాంతానికి అనేక సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని, వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని, ఆనాటి ప్రధానమంత్రి పివి నరసింహారావుకి చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేసి రాజకీయ చతురత ప్రదర్శించారని అన్నారు. తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ విద్య, వైద్య విషయంలో ముందుండి పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమ%శీ% జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు గురువారం మండల కేంద్రం బ్లాక్ చౌరస్తా వద్ద టపాసులు కాలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్ నూక పల్లి సింగల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు మాజీ సర్పంచులు రౌతు రవి ఏడిపెల్లి అశోక్ మాజీ ఎంపీపీ తైదల శ్రీలత బిఆర్ఎస్ నాయకులు దేవరాజం ఎండి అజార్ పోచమల్ల ప్రవీణ్ కుమార్ కొంక నర్సయ్య అడువాల సురేష్ తాటిపాముల రాజేందర్ మిట్టపల్లి దశరథం బెజ్జంకి చిన్న దుర్గయ్య అన్నపు తిరుపతి రియాజ్ త్రినాథ్ పూడూరు చందు రంజిత్ కోరుట్ల రవీందర్ గుడిసె రవి నగేష్ శ్రీనివాస్ సురేష్ రాజమల్లు చంద్రయ్య కాంతయ్య తదితరులు పాల్గొన్నారు



### ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి, కమాన్ పూర్ మండలాల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రామగిరి మండలం అధ్యక్షుడు శంకేశి రవీందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మ్యాదరబోయిన శారద కుమారస్వామి, నాయకులు కాపురబోయిన శ్రీదేవిభాస్కర్, పుల్లెల కిరణ్, దర్ముల రాజసంపత్, కొండవేన ఓదెలు, బాద్రపు ప్రశాంత్, శ్రీనివాస్, గాజుల ప్రసాద్, అసం తిరుపతి, రోడ్డ శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, సయిండ్ల సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, బత్తిని ప్రశాంత్, కమాన్పూర్ లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ లు పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, నాయకులు పెండ్లి నారాయణ యాదవ్, బైరి అంజయ్య గౌడ్, పంతకాని రవి, అనవేన భూమయ్య, కొలిపాక శంకర్, ముకీద్, కొయ్యడ కుమార్ యాదవ్, ఎలాబోయిన రామ్మూర్తి, చొప్పరి శ్రీనివాస్, గుర్రం శంకర్, తోట రాజ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన 2025జాతీయ సహకార విధానం..

## - సమావేశం వివరాలను వెల్లడించిన డాక్టర్ ఎస్. ఎల్.ఎన్.టి శ్రీనివాస్

సూర్య, కరీంనగర్

అల్ ఇండియా ఆథర్స్ గ్రూప్ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం 2025జూలై 24న న్యూఢిల్లీలోని అటల్ అక్షయ్ ఊర్జా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర హోం,సహకార మంత్రి అమిత్ షా జాతీయ సహకార విధానం-2025ను ప్రకటించారని డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ లో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది భారత సహకార ఉద్యమానికి వచ్చే రెండు దశాబ్దాలకు మార్గదర్శకంగా నిలిచే మైలురాయి అని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఈ విధానం "సహకారంతో సంపద"సాధించాలనే లక్ష్యంతో సహకార రంగాన్ని ఆధునికీకరించి,గ్రామీణ భారతంలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు రూపొందించడం జరిగిందని అమిత్ షా అన్నారన్నారు.గత 20ఏళ్లలో గ్లోబలైజేషన్, టెక్నాలజీ వృద్ధి నేపథ్యంలో సహకార సంస్థలు ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో మరింత ప్రభావవంతంగా పని చేయాలంటే సమకాలీన విధానం అవసరం అని,ఈ కొత్త విధానం ద్వారా



సహకార సంస్థలను సమానత,పరోపకార, ప్రొఫెషనలిజం పరంగా అభివృద్ధి చేయడం, యువతకి ఉపాధి కల్పించడం,వికసిత్ భారత్ 2047లక్ష్య సాధనకు సహకారం అందించడమే ముఖ్య ఉద్దేశ్యం అని అమిత్ షా పేర్కొన్నారని చెప్పారు. ఈ విధానాన్ని మాజీ కేంద్రమంత్రి సురేష్ ప్రభు నేతృత్వంలోని 48మంది సభ్యుల జాతీయ కమిటీ రూపొందించారని డాక్టర్ శ్రీనివాస్ వివరించారు.

# క్షయ వ్యాధి పట్ల అవగాహన

సూర్య, ఎల్లారెడ్డిపేట



టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంతో పాటు బొప్పాపూర్ గ్రామంలో క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా. సారియా అంజుమ్ ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ బొప్పాపూర్ ఉప ఆరోగ్య కేంద్రంలో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి.బి సూపర్వైజర్ మాట్లాడుతూ షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉందన్నారు. రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వంటివి క్షయ వ్యాధి లక్షణాలు అన్నారు. ఈ లక్షణాలు ఉన్నవారు వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు. టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 110 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేసి, 9 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపినట్లు తెలిపారు. 12 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్ రే కొరకు కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసినట్లు పేర్కొన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు. అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సారియా అంజుమ్ , టి.బి సూపర్వైజర్, జి.మహిపాల్, బాబు, పద్మ, సురేష్, ప్రకాష్, స్నేహ, చైతన్య, ఏఎంలు పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సూర్య, సెంటినరీ కాలనీ

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యుఎస్ పిసి) కమాన్ పూర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ ముస్త్యాల వాసంతి కి వినతి పత్రం అందచేశారు. క్యాడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలని, జిహెచ్ఎం ,స్కూల్ అసిస్టెంట్, పిఎస్ హెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ,జీవో నెంబర్ 25 ను సవరించాలని ,ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని ,అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ,రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపొందించి ,డిఇఓ, డిప్యూటీ ఈవో, ఎంఈఓ, డైట్, బిఎడ్ కళాశాల అధ్యాపకుల ఖాళీలలో శాశ్వత నియామకాలు చేపట్టాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని తేదీ 01. 07.2023 నుండి అమలు చేయాలని ,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీవితాన్ని వెంటనే చెల్లించాలని మొదలగు సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తహసీల్దార్ కి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్పిసి స్టీరింగ్ కమిటీ నాయకులు సదయ్య , కె.రాజు, వి.మల్లేశ్వరరావు, జి.రమేష్, యస్.నంబయ్య, శంకర్, భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# సులబ్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి లో పనిచేస్తున్న సులబ్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని హైదరాబాదులోని ఈ.ఎస్.ఐ జాయింట్ డైరెక్టర్ ఆఫీసర్ రంజిత్ కి సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి(ఐఎఫ్ టీయూ) ఆకుల వెంకన్న మెమొరండం అందచేశారు. సింగరేణి యాజమాన్యం గత 30 సంవత్సరాల క్రితం సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థకు మెయింటెన్ చేయడం కోసం 213 కాంప్లెక్స్ లను అప్పగించిందని, సింగరేణి యాజమాన్యం ఒక్కొక్క సులభ్ కాంప్లెక్స్ కు 25 వేల రూపాయలు సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థకు చెల్లిస్తుందని, అయినప్పటికీ స్వచ్ఛంద సంస్థ పేరుతో సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ లో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి హక్కులు సౌకర్యాలు కల్పించడం లేదని తెలిపారు. సులభ్ కార్మికులకు ఈ.ఎస్.ఐ సౌకర్యం లేకపోవడంతో అనేక మంది కార్మికులు సులభ్ కాంప్లెక్స్ లను క్లీన్ చేయడం కొరకు నిత్యం వాడే కెమికల్స్ ఫినాయిల్, బ్లీచింగ్ పౌడర్, యాసిడ్, వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఈ సులభ్ కార్మికులకు తక్షణమే ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ అగ్రిమెంట్ రద్దు చేసి ఇతర కాంట్రాక్టులకు సులబ్ కాంప్లెక్స్ లను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం, రాష్ట్ర నాయకులు ఎన్.సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



# అడ్రియాల 3వ ప్యానల్ లో....

# గోడలు పగులగొట్టారు

## - గ్యాస్ రాకుండా రెస్క్యూ చర్యలు

సూర్య, సెంటినరీ కాలనీ

అడ్రియాల గని మొదటిసీమ్ 3వ ప్యానెల్ గోడలు పగలగొట్టారు. ఫిబ్రవరి నెలలో ఈ ప్యానెల్ ను మూసివేశారు. 3 సంవత్సరాల క్రితం ఈ ప్యానెల్ ను ప్రారంభించి, ఇందులోంచి 33 లక్షల టన్నుల బొగ్గును తీశారు. ఇక ఈ ప్యానెల్ లో ఉన్న భారీ యంత్రాలైన షెరర్, ఇతర యంత్రాలను బయటకు తీసి ప్యానెల్ ను మూసివేశారు. ఇంకా ఇందులో రూఫ్ ను కూలకుండా నివారించే 142 హైడ్రాలిక్ సపోర్ట్ చాక్స్ ఉన్నాయి. ఒక్కొక్క సపోర్ట్ చాక్ 1150 టన్నుల కెపాసిటీ బరువును ఆపగలుగుతాయి. ఈ 142 చాక్స్ ను 4వ ప్యానెల్ లోకి మార్చేందుకు ఈ నెల 21వ తేదీన 3వ ప్యానెల్ గోడలు పగులగొట్టామని జీఎం కొలిపాక నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కోడేం జనార్దన్, మేనేజర్ సునీల్ తెలిపారు. 5.5 మీటర్ల పొడుగు, 3.5 మీటర్ల ఎత్తు, 1 మీటర్ మందంతో గోడ నిర్మించి ఈ ప్యానెల్ ను మూసివేశారు. ఈ గోడలు పగలగొట్టినప్పుడు ఇందులో ఎలాంటి విషవాయువులు తో ఇబ్బంది కలగవద్దనే ఉద్దేశంతో ముందస్తుగా రెస్క్యూ టీం ను ఏర్పాటు చేశారు. 3 నెలల్లో 142 హైడ్రాలిక్ చాక్ లను జెమ్ కో కంపెనీ ఆధ్వర్యంలో తొలగిస్తారు.

# విద్యార్థులకు డ్రగ్స్ వాడకంపై అవగాహనా కార్యక్రమం

సూర్య, కరీంనగర్



దుర్శేడ్ గ్రామంలోని ఎస్ఈ హాస్టల్ నందు విద్యార్థులకు డ్రగ్స్ పై కరీంనగర్ రూరల్ పోలీసులు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలిసి తెలియని వయసులో విద్యార్థులు, యువత త్వరగా డ్రగ్స్ కు అలవాటు పడే అవకాశం ఉన్నదనీ, దాని వాడకం వాళ్ళ కిడ్నీ , లివర్, ఊపిరితిత్తుల మొదలగు దెబ్బతిని జబ్బు బారిన పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నదనీ, ఇట్టి విషయాన్ని ఇంట్లో సభ్యులతో, వారి వదలోని యువకులకు చెప్పి అవగాహనా కల్పించాలి అని తెలపడం జరిగింది.ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు ఉంటె మాకు సమాచారం ఇచ్చినట్లయితే వారిని డీ హైడ్రాషన్ సెంటర్ కు పంపించి మార్పు చెందుటకు కృషి చేస్తామని కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో యస్.ఐ నరేష్,ఎక్సైజ్ యస్.ఐ భాస్కర్, తిరుపతి, నషా ముక్త్ భారత్ అభియాన్ వార్డెన్ రాజేశం , డాగ్ స్క్వాడ్ టీం, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ గా వెంకన్న జాదవ్

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ గా బి. వెంకన్న జాదవ్ ని నియమిస్తూ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్టీఎస్) 2010వ బ్యాచ్ కి చెందిన బి.వెంకన్న ను డిప్యూటేషన్ పై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)గా ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో సిఅండ్ఎండి వద్ద ఉన్న చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాధ్యతలను వెంకన్న జాదవ్ కు అప్పగించారు.



# బనకచర్లతో తెలంగాణకు నష్టం..

సూర్య, గోదావరిఖని

బనకచర్ల ప్రాజెక్ట్ తో తెలంగాణ ఎడారిలా మారుతుందని బిఆర్ఎస్వి రామగుండం కోఆర్డినేటర్ కొలుగూరి సాయికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టం పై బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒత్తిడితో బనకచర్ల ప్రాజెక్టుకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుమతులు ఇచ్చే కుట్ర చేస్తుందని అన్నారు. చంద్రబాబు రేవంత్ రెడ్డి లోపాయికారి ఒప్పందంలో భాగంగా తెలంగాణ సర్కారు కూడా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుందని పేర్కొన్నారు. గోదావరి జలాల పరిరక్షణ కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో %దీ=ూ% నాయకులు పార్లపల్లి అభిషేక్, బండి ప్రదీప్, హరికిల్ల కళ్యాణ్, మనీ, అభినవ్, రాకేష్, రతిక్ పాల్గొన్నారు

# జర్నలిస్ట్ యూనియన్ నాయకునికి సన్మానం

సూర్య, గొల్లపల్లి



జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికల్లో ఈసీ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా గొల్లపల్లి మండలం ఫొటో వీడియో, మిక్సింగ్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో టీ న్యూస్ రిపోర్టర్ మనోజ్ గౌడ్ కు ఘనంగా శాలువ తో ఆత్మీయ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రత్నం మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాలను వెలుగులోకి తీస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జనార్దన్, క్యాషియర్ గంగాధర్, సహాయ కార్యదర్శి పవన్,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మైనింగ్ లీజు భూముల ఎక్స్ గ్రేషియా చెక్కులను రైతులకు అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా జిఎం కార్యాలయం నందు సుందిళ్ల గ్రామం యందు సింగరేణి మైనింగ్ లీజు భూములకు సంబంధించిన ఎక్స్ గ్రేషియా పైకమును చెక్కుల ద్వారా రైతులకు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఈడిసి చైర్మన్/ ఆర్జీ-1 ఏరియా జిఎం డి. లలిత్ కుమార్, ఈడిసి కమిటీ అధికారుల సమక్షంలో సుందిళ్ళ గ్రామ రైతులకు చెక్కులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి ఉపరితల గని (జిడికే సిఎం) పరిదిలోని సింగరేణి మైనింగ్ లీజు భూముల యందు సుందిళ్ళ గ్రామ రైతులు సింగరేణి భూమిని తాత్కాలికంగా కొంత కాలం



జీవనోపాధి కొరకు ఉపయోగించుకున్నారని, ఇప్పుడు ఆ భూమి యందు సింగరేణి ఉపరితల గని పనులు చేపడుతున్న సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, సింగరేణి సి%డ%ఎం.డి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు ఆదేశానుసారం రెవెన్యూ అధికారుల సహకారంతో సింగరేణి యాజమాన్యం ఎక్స్ గ్రేషియా రూ.6,50,000/- ఎకరానికి చొప్పున 16.04 ఎకరాలకు గాను 7 చెక్కులను అందించడం జరిగిందని తెలిపారు. ఎక్స్ గ్రేషియా పైకము చెల్లింపు అపబడలేదని సింగరేణికి అందిన అప్లికేషన్ లను పరిశీలించి అర్హులకు ఎక్స్ గ్రేషియా చెల్లింపు ప్రక్రియ కొనసాగబడుతుందని జిఎం తెలిపారు. కావున గ్రామ ప్రజలు గమనించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఈడిసి కమిటీ అధికారులు ఎస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్, ప్రాజెక్టు అధికారి డి.రమేష్, సర్వే డీజీఎం జి.ఎల్. రాజు, ఫైనాన్స్ డీజీఎం ధనలక్ష్మి బాయి, ఎస్టేట్ అధికారి సాంబశివరావు, లా ఆఫీసర్ అఫ్రిన్ సుల్తానా, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జేఎంసీ ప్రిన్సిపల్ షర్మిల

**సూర్య జగిత్యాల:**



జగిత్యాల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ గా నూతనంగా నియామకం అయిన డా.జి.షర్మిల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఆయన నివాసంలో ఎమ్మెల్యేను ప్రిన్సిపల్ షర్మిల, సూపరింటెండెంట్ గా నియామకం అయిన యం. జి.మూర్తి లు కలిశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ లు డా.విజయ్ రెడ్డి,డా.సుమన్ మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సుధీర్,తదితరులు పాల్గొన్నారు .

## గనులపై ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లోని ఓసీపీ-1,2, అడ్రియాల గనులపై టిబిజికెఎస్ నాయకులు ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. టీబీజీకేఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, టిబిజికెఎస్ నాయకులు పింగళి సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, చిప్ప సురేష్, ఊరడి రమేష్, దాసరి మల్లేష్, గండి శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వీరగోని సంతోష్ గౌడ్, బర్ల సుధాకర్, సామల రాజు, చంద్రశేఖర్, శ్రీనివాస్, వెంకటేశం, గట్టయ్య, గాండ్ల సతీష్ కుమార్, గూడ సంతోష్, వేల్పుల తిరుపతి, ఇల్లందుల రవీందర్, మోసం రమేష్, లక్ష్మీనారాయణ, సది, రమేష్, కె.తిరుపతి, సొగల స్వామి, పేరాల తిరుపతి రావు, యు.రవీందర్, చిట్టెంపెల్లి తిరుపతి, అనిల్ కుమార్, అయిలీ సత్తయ్య, ఓరుగంటి సంపత్, అక్కల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## బాదితుడికి ఆర్థిక సాయం అందజేత

**సూర్య రుద్రంగి**



కేటీఆర్ జన్మదినం సందర్భంగా మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి-మహేష్ దంపతులు బాదితుడికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన లింగంపెల్లి నారాయణ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా లాండ్రీ షాప్ నడిపిస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. వారం రోజుల క్రితం విద్యుత్ అంతరాయం ఏర్పడి మళ్లీ విద్యుత్ రావడంతో ఒకేసారి మండలు చెలరేగి విద్యుత్ వైర్లు, ఇస్త్రీ పెట్టె, లాండ్రీ కోసం కస్టమర్లు ఇచ్చిన బట్టలు కాలిపోయాయి. బాదితుడు లింగంపెల్లి నారాయణకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా తమవంతు సాయంగా మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి-మహేష్ దంపతులు నాయకులతో కలిసి ఆర్థిక సాయం అందజేశారు. జీవనోపాధి కోల్పోయిన లింగంపెల్లి నారాయణను ప్రభుత్వం ఆదుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, నరేషానాయక్, చెప్యాల గణేష్, సుందర్ నాయక్, భూమానాయక్, దుబ్బ రవి, మాడిశెట్టి ఆనందం, అల్లూరి గంగారెడ్డి, కాదాసు లక్ష్మణ్, బోయిని చంద్రయ్య,.ఉప్పులూటి గణేష్, కొడగంటి శ్యామ్, గొల్లెం నర్సింగ్, గెంటె ప్రశాంత్, కె.దేవేందర్, మోహన్, పెద్దులు, గంగారెడ్డి, గంగాధర్, మణిదీప్తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**- కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళ రమేశ్**

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ%ఔ% స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందీ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ మాయమాటలను , నాటకాలను నమ్మే పరిస్థితి లేదన్నారు.జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేలా తగిన కార్యాచరణలతో ముందుకు కొనసాగడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పుల్లేల పవన్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి,రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, సీనియర్ నాయకులు ఎలేటి చంద్ర రెడ్డి, మాజీ కౌన్సిల్ మెంబర్ విలాసారం రామచంద్రం, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,మాజీ అధ్యక్షులు గుంద్రెడ్డి మల్లారెడ్డి పుల్లెల రాము పంబల రాజశేఖర్ బోయిని అభిషేక్ అడికం రామచంద్రం బండి తిరుపతి గాద వెంకన్న బద్దం అనంతరెడ్డి చెక్కిళ్ల చంద్రయ్య తాళ్లపల్లి పరశురామ్ గౌడ్ గూడెల్లి మల్లేశం నందికొండ సురేందర్ రెడ్డి స్వామి రెడ్డి హనుమండ్ల రాజిరెడ్డి కాంతల రాజు రెడ్డి, గడ్డం పర్శరాం రెడ్డి,జీల కుమార్ యాదవ్ , సందవేనీ మల్లేశం నరసింహస్వామి మండలంలోని వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ నగర శాఖ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**

మాజీ మంత్రి బీ.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా బీ.ఆర్.ఎస్.పార్టీ నగర అధ్యక్షుడు చల్లహరిశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో బారి కేక్ కట్ చేసిన అనంతరం మొక్కలు,మిఠాయిలు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్, ఐలేందర్ యాదవ్,వాలా రమణ రావు ,కోలా మాలతి సంపత్ రెడ్డి, కంసాల శ్రీనివాస్, జెడ్పి మాజీ కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్, కొత్తపెల్లి మండల మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ,బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్,బిఆర్ఎస్వి నగర యూత్ అధ్యక్షులు బొంకూరు మోహన్, విద్యార్థి విభాగం శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల అధ్యక్షులు కాసారం శ్రీనివాస్, బిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు డివిజన్ ఇన్చార్జులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ మహిళా నాయకురాలు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

**సూర్య కరీంనగర్**

సామరస్య పూర్వక పరిష్కారం లభించే కేసుల్లో మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక క్యాంపెయిన్ 90 రోజులు మీడియేషన్ డ్రైవ్ చేపట్టినట్లు కరీంనగర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. వెంకటేష్ జడ్జి తెలిపారు. ఈ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా), మీడియేషన్ అండ్ కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ (ఎంసీపీసీ) సహకారంతో ప్రత్యేక క్యాంపెయిన్ 90 రోజులు మీడియేషన్ డ్రైవ్ 'మీడియేషన్ ఫర్ ది నేషన్' పేరిట క్యాంపెయిన్ ప్రారంభించినట్లు వివరించారు. ఇందులో భాగంగా వివాహ వివాదాలు, ప్రమాద క్లెయిమ్ లు, గృహహింస, చెక్ బౌన్స్ వాణిజ్య వివాదాలు, సర్వీస్, క్రిమి నల్ కాంపౌండబుల్ కేసులు, వినియోగదారులు కేసులు, రుణ రికవరీ కేసులు, విభజన కేసులు, తొలగింపు కేసులు, భూ సేకరణ కేసులు, ఇతర సివిల్ వివాదాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న కేసులను సామరస్యంగా పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వం వహించాలని పార్టీలకు సూచించారు. ఇట్టి అవకాశాలను కక్షిదారులు సద్వినియోగం చేసుకోగలరు కరీంనగర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో ఉన్న (మధ్యవర్తిత్వం కేంద్రం) న్యాయ సేవాధికార సంస్థ కరీంనగర్ జిల్లా, ద్వారా తమ కసులను పరిష్కరించుకోవాలని తెలిపారు.

## కరీంనగర్లో వరద ముంపు ప్రాంతాల పరిశీలన చేసిన వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ముంపునకు గురైన సుభాష్ నగర్, వావిలాలపల్లి, గాయత్రినగర్, మంచిర్యాల చౌరస్తా వంటి ప్రాంతాలను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పరిశీలించారు. బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఆయన, వెంటనే సాయం అందించాలని ఆర్డీవో మహేశ్వర్ను కోరారు. మున్సిపల్ అధికారులకు వరద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "కరీంనగర్లో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపడతాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తా. నగర ప్రజలు ఆందోళన చెందవద్దు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది" అని ఆరోపించారు. మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, స్థానిక అధికారులు కలిసి బాధితులకు అన్ని విధాల సహాయం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకై ప్రతీ కార్యకర్త కృషి చేయాలి

**సూర్య తిమ్మాపూర్**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ని గెలిపించే విదంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎన్నికల సన్నాహాక కమిటీ మండల ఇంచార్జి, కరీంనగర్ వెస్ట్ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి గారు కార్యకర్తలకు సూచించారు. మండలం లోని కొత్తపల్లి గ్రామంలో గురువారం మండల పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహాక సమావేశం నిర్వహించారు. గతం లో పనిచేసిన ఎంపిటీసి, సర్పంచ్ ల వైపల్యాలను ఎండగట్టేవిధంగా ప్రతీ గ్రామం లో కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. దేశం లో అమలుపరుస్తున్న ప్రతీ సంక్షేమ పథకం గ్రామాల్లో కూడా అమలవుతున్నాయని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కేవలం బీజేపీ కే సాధ్యమని అన్నారు. సరైన సమయంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల పరిపాలన, అభివృద్ధి కుంటుపడిపోతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీల పరిస్థితి పై ప్రశ్నించాలని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి తో పాటుగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు.పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు.

# మల్లేశ్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం

## - రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. - నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపించాలి.

## -రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సల్లూరి మల్లేశ్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కిషన్రావుపేట గ్రామానికి చెందిన సల్లూరి మల్లేశ్ ను ఈ నెల 17న ధారుణ హత్యకు గురి కాగ వారి కుటుంబాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ వెంకటయ్యతో కలిసి గురువారం మంత్రి అడ్లూరి పరమార్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుల పరంగా హత్యకు గురైని మల్లేశ్ కుటుంబానికి ప్రభుత్వ తరపున అన్ని విధాల ఆదుకునే విధంగా అన్ని చర్యలు తీకుంటాం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో



పాటు ప్రభుత్వం భూమిని అందించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. నిందితులకు కఠినంగా శిక్షించే విధంగా ప్రభుత్వ పెద్దగా తను అండగా ఉంటానని హామీ ఇస్తూ, ప్రభుత్వం తరుపున రూ.4 లక్షల పన్నెండు వెయ్యిల ఐదు వందల విలువైనా చెక్కు అందజేశారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బుక్కి వెంకటయ్య మాట్లాడుతూ మనుకు స్వతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు గడిచిన కుల పరంగా హత్యలు జరగడం భాదకరం మల్లేశ్ది ముమ్మాటికి దురహంకార హత్యే నిందితులను కఠినంగా శిక్ష పడాలంటే ఇక్కడ పని చేస్తున్న డీఎస్పీని బదిలీ చేసి మరో అధికారితో దర్యాప్తు జరిపించి నిందితులను శిక్షించాలని ఎస్పీకి ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. మృతు. కుటుంబానికి రక్షణగా ప్రభుత్వం, తము ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రవ ంలో జిల్లా కలెక్టర్ జీ.సత్యప్రసాద్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఆర్డీఒ పులి మధుసుదన్, కల సంఘాల నాయకులు, ఇతర అధికారులు ఉన్నారు.

## స్మార్ట్ సిటీ పనుల లోపాలే వరదలకు కారణం

### - దొంతి గోపి

**సూర్య కరీంనగర్**




ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపునకు గురైన 30వ డివిజన్ మారుతి నగర్ ప్రాంతాలను కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు దొంతి గోపి సందర్శించారు. ఆయనతో పాటు యువ నాయకులు కొయ్యాడ వేణు, కోనే మహర్షి తదితరులు పాల్గొన్నారు. బాధితుల సమస్యలు తెలుసుకొని వాటిని సంబంధిత వార్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా దొంతి గోపి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ పాలనలో నాణ్యతలేని స్మార్ట్ సిటీ పనులు చేపట్టినదే ఈ రోజు నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు కారణమన్నారు. కోట్లు ఖర్చు పెట్టిన పనుల్లో అవినీతి, ప్రణాళిక లోపాలే ప్రధాన కారణమని ఆరోపించారు. మున్సిపల్ పాలకులు నీటి ముంపు నివారణకు ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఈ విఫల పాలనకు తగిన బుద్ధి చెప్పాలని దొంతి గోపి పిలుపునిచ్చారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా

## ప్రత్యేక పూజా, అల్పాహార వితరణ చేసిన బిఆర్ఎస్వీ నాయకులు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా స్థానిక మార్కెట్ లోని వెంకటేశ్వర ఆలయంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం, అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్ఎల్ సి నారదాసు లక్ష్మణ్ రావు హాజరైనారు. ఈ కార్యక్రమంలో మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్ , సుంకిశాల సంపత్ రావు ,శాతవాహన యూనివర్సిటీ బీ ఆర్ ఎస్ వీ ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్ , బీ ఆర్ ఎస్ యూత్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,నగర బీ ఆర్ ఎస్ వీ అధ్యక్షులు బొంకూరి మోహన్ , వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు పబ్బతి శ్రీనివాస్ రెడ్డి ,దూలం సంపత్ గౌడ్, నారదాసు వసంతరావు, ఆరే రవి గౌడ్ , వడ్లకొండ పరుశరామ్ , చొక్కారపు చంద్రం , సురేందర్, అన్వేష్ ,అంజి , సతీష్ , మహేష్ , శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. లిపొన్నం అనిల్ కుమార్ గౌడ్ లిమాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ బీ ఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### - మానవత్వం చాటుకున్న మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**



గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రాక తాజా మాజీ సర్పంచ్ భర్త ఆత్మహత్యాయత్నం చేసుకోవడం తో చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అండగా నిలిచి మానవత్వం చాటుకున్నాడు. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామం తాజా మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి భర్త రవి బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో అప్పులు చేసి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సంబందించి బిల్లులు రాకపోవడంతో వడ్డీలు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక మనస్థాపానికి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవిని పరామర్శించి భరోసా కల్పించారు. చికిత్స కోసం దాదాపు 4 లక్షల రూపాయలు ఖర్చులు కాగా పూర్తిగా ఖర్చులు భరించి చికిత్స చేయించిన్నట్లు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా మానవత్వంతో బాధితునికి చికిత్స చేయించిన ఎమ్మెల్యేకు అభినందనలు వెలువెత్తుతున్నాయి. తమ కుటుంబానికి అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకున్న మేడిపల్లి సత్యం కు తాళ్ల రవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలో గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ కొడిమ్యాల మండల శాఖ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుతు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగొటి కృష్ణారావు, బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో తిరుమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ మొగిలిపాలెం రమేష్,మండల మాజీ సర్పంచులు గరిగంటి మల్లేశం, చెట్టుపల్లి హరేందర్,పిల్లి మల్లేశంచెక్కపెల్లి స్వామి రెడ్డి,హైదర్, మహిపాల్, మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు,బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, నాయకులు బొడ్డు రమేష్, , కందుల రమణారెడ్డి, దుబ్బాక శ్రీనివాస్, పర్లపల్లి ప్రభుదాస్, పాశం రాజ్ పాల్, రామంచ లక్ష్మణ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మొగిలి రాకేష్, బీరయ్య, ఎంద్రకాయల శ్రీనివాస్, ఆకునూరి మల్లయ్య, నీలగిరి విద్యాసాగర్ రావు, చల్లా లక్ష్మణ్ బైరి వెంకటి, బండి రాజేందర్ గౌడ్, గోలి ఐలయ్య, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా విద్యాధికారిని కలిసిన టీఎన్జీవోల సంఘం నాయకులు

**సూర్య కరీంనగర్**

జిల్లా విద్యాధికారి (డీఈవో) చైతన్య జైనీని కరీంనగర్ టీఎన్జీవోల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా రంగంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. ఉద్యోగుల సమస్యలు, అభ్యున్నతి అవకాశాలపై చర్చించడమేగాక, సంబంధిత విషయాలపై అధికారులతో సహకారంతో ముందడుగు వేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, కేంద్ర సంఘ నాయకులు నాగుల నరసింహ స్వామి గూడ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళ చైర్మన్ ఇరుమల్ల శారదా అర్పవెల్లి రాజేశ్వర్ రావు నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

### - కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్

**సూర్య కోరుట్ల రూరల్**

నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు. కోరుట్ల నియోజకవర్గం లోని చెడిపోయిన రోడ్లు, మురికి కాలువలు, కల్లూరు వాగు,కోరుట్ల సంఘం వాగు యామాపూర్, ఫకీర్ కొండాపూర్ వాగులపై వెంటనే బ్రిడ్జిలు నిర్మాణం పనులను చేపట్టాలని అలాగే ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని వెంటనే తెరిపించి చెరుకు రైతులను ఆదుకోవాలని నియోజకవర్గంలో ప్రతి పౌరుడు చెట్లు నాటాలని పచ్చదనం పరిశుభ్రత కాపాడాలని నియోజకవర్గంలోని అర్హులందరికి రేషన్ కార్డ్ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నియోజకవర్గంలో ఉర్దూ మీడియం స్కూల్స్ అభివృద్ధి చేయాలని కోరుట్ల నియోజకవర్గంలో ప్రధాన రహదారులపై పలుచోట్ల మూలమలుపులో ప్రమాదకరంగా ఉన్నాయని వాహనదారులను అప్రమత్తం చేసేలా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుట్ల వినాయక విగ్రహాల తయారీ కేంద్రాల వద్ద ప్రమాదాల నివారణకు పూర్తిస్థాయి జాగ్రత్తలు పాటించాలని నియోజవర్గంలోని వరద కాలువకు వెంటనే నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరుట్ల మద్దుల చెరువును మరో ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దాలని కోరుట్ల తాహసిల్దార్ కార్యాలయ భవనం పిల్లర్ల దశలో నిలిచిన భవన నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కోరుట్ల నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా చేయాలని ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి,జిల్లా కలెక్టర్, స్పందించి వేంటనే సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాలని ప్రవీణ్ కుమార్ కోరినారు ఈ కార్యక్రమంలో దేశం నాయకులు రాజ గణేష్, పాతర్ల విజయ్, ఎండి రఫీఉద్దీన్, మహాదేవ్, బాలే మారుతి, ఎనుగందుల శ్రీనివాస్, ఎండి షాదుల్లా, చందు, మాధవరెడ్డి, రాజేందర్ తెలుగు యువత నాయకులు నదీమ్, సిద్దు, సందీప్, ఆసిఫ్ తెలుగు మహిళ నాయకురాలు కే దివ్య, జ్యోతి, పద్మ, మాల శ్రీ, శాంత,అంజలి, విజయ, కళ్యాణి, లీల,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వంధర్భంగా మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడూతూ రాబోయే రోజుల్లో కేటిఆర్ మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని, అయోరారోగ్యాలతో వర్థిల్లాలని ఆకాంక్షిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాసర్ల అనంత రెడ్డి, సందీప్ రావు, పాల రామారావు, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, సూర సృామ్, పారుపల్లి గుణపతి, గుర్రాల శ్రీనివాస్ లతో పాటు పెద్ద సంఖ్యలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రామగిరి ఖిల్లాలో శ్రావణ సందడి ప్రారంభం

## - శని, సోమవారాలలో ఉత్సవాలు - ఏటా ఏటా పెరుగుతున్న భక్తుల సందడి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆ దుర్గం అద్భుత కళా సంపదకు నిలువెత్తు నిదర్శనం.... నాటి శిల్పుల నైపుణ్యానికి తార్కాణం... ఆహ్లాదపరిచే ప్రకృతి రమణీయ దృశ్యాలు ఓవైపు... ఉల్లాసాన్ని పంచే సెలయేటి గలగలలు, అబ్బురపరిచే కళాఖండాలు మరోవైపు... రాజుల ఏలుబడిలో శతాబ్దాల చరిత్ర కలిగిన రామగిరి ఖిల్లా... ప్రాచీన కళావైభవాన్ని చాటుతూ నేటికి పర్యాటకులను అలరిస్తూ విం జిల్లుతోంది.... కాకతీయుల కాలం శిల్ప కళాపోషణకు పెట్టింది పేరుగా ఉండేది. వీరి పరిపాలనలోనే రామగిరి దుర్గంపై అపురూప కట్టడాలు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. లక్ష్మణుడు, ఆంజనేయుడితో పాటు సీతా సమేతుడైన శ్రీరామచంద్రుడు వనవాస సమయంలో రామగిరి దుర్గం పై విడిది చేసినట్టు స్థానికులు కథలు.. కథలుగా చెబుతారు. దీంతో రామగిరి పర్యాటక కేంద్రంగానే కాక ఆధ్యాత్మిక కేంద్రం గాను భాసిల్లుతోంది... 200 రకాలకు పైగా వనమూలికలను కలిగివున్న ఈ ఖిల్లా ఆయుర్వేద వైద్యానికి మూల కేంద్రం గా పేరొందిది. చారిత్రాత్మక నేపథ్యం తో...ఎంతో ప్రే "ముఖ్యతను సంతరించుకొని... తెలంగాణ ప్రాంతంలో విశిష్టమైన పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన, కమానూర్ మండలం రత్నాపూర్ - బేగంపేట పరిధిలోని రామగిరి ఖిల్లా విశేషాలు ఇవే...

### "చారిత్రక నేపథ్యం.."

క్రీ?శ 1 వ శతాబ్దంలో రామగిరి కోటను నిర్మించారు. ఈ ప్రాంతాన్ని గౌతమీపుత్ర శాతకర్ణి, పులోమావి పాలించినట్లు పెద్దబొంకూర్, గుంజపడుగు గ్రామాల్లో పురావస్తు శాఖ తవ్వకాల్లో బయటపడిన ఆధారాలు తెలుపుతున్నాయి. చంద్రగుప్తుడు, బిందుసారుడు, అశోకుడు ఈ దుర్గాన్ని అభివృద్ధి పరిచారని చరిత్ర చెబుతుంది. క్రీ.శ 1158లో చాళుక్య గుండ రాజును ఓడించి కాకతీయులు రామగిరి దుర్గాన్ని స్వాధీనపరుచుకున్నారు. రామగిరి ఖిల్లాను ప్రతాప రుద్రుడు 1195 వరకు పాలించినట్లు ఓరుగల్లు మంత్ర కూటముల శాశనాలు తెలియపరుస్తున్నాయి. అనంతరం 1442 లో బహమనీ సుల్తానులు. ఆక్రమించుకోగా వారి నుంచి రెడ్డి రాజులు స్వాధీనం చేసుకున్నట్లు చారిత్రక ఆధారాలున్నాయి. అటుపిమ్మట 1595లో మొఘలాయిల స్వాధీనంలోకి వెళ్లింది. 1606లో గోల్కొండ నవాబులు ఈ దుర్గాన్ని తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. వారి నుండి మహమ్మదీయులు వశపరుచుకుని నైజాం కాలం వరకు పాలించినట్లు చరిత్ర చెబుతుంది. అప్పట్లో రామగిరి కోటకు ఇరువైపులా తోమ్మిది ఫిరంగులు 40 తోపులు ఉండేవి. కాలక్రమంలో వాటి సంఖ్య కుదించుకుపోయింది. ప్రస్తుతం కేవలం ఒక్క ఫిరంగి మాత్రమే ఉంది.

### "సంగీత, నృత్య కళలకు ఆనవాలు"

పౌరాణికంగా కూడా రామగిరి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. శ్రీరామచంద్రుడు వనవాసం సమయంలో ఇక్కడికి వచ్చి తపస్సు చేసి ఇక్కడ శివలింగం ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెబుతున్నాం '.ఈ కోటపైన సీతా సమేత శ్రీరాముడు, హనుమాన్ విగ్రహాలతో పాటు నంది విఘ్రమం కూడా ఉంది. శ్రీరాముని విగ్రహం వున్న చోట సుమారు 1000 మంది తల దాచుకునేంత విశాల ప్రదేశం ఉండ డం విశేషం. రాజుల పాలనలో రామగిరి ఖిల్లా పరిసర ప్రాంతానికి రామగిరి పట్టణం అనే పేరు వచ్చింది. చుట్టు ప్రక్కల గ్రామాలన్ని వాడలుగా ఉండేవని అంటారు. రాజుల ఆస్థానంలో సంగీత నృ త్యకళాకారులుండే ప్రాంతాన్ని భోగం వాడ అనేవారట. కాలక్రమేణా అది బోగంపేట గా మారింది.

### శ్రావణ మాసంలో పర్యాటకుల సందడి....

వర్షాకాలంలో పచ్చదనం పరుచుకోవడంతో... ప్రతి శ్రావణ మాసంలో రామగిరి ఖిల్లాపై పర్యాటకుల సందడితో ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. రామగిరి దుర్గంపై ప్రకృతి అంద చందాలను తిలకిస్తూ పర్యాటకులు మైమరచిపోతారు. ఆయుర్వేద వైద్యులు ఈ ఖిల్లాపై విలువైన వనమూలికలను సేకరిస్తారు. తెలంగాణ ప్రాంతంలో ప్రాచీన కళా సంపదకు నిలయమైన రామగిరిఖిల్లా ఇంకా ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉంది. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని



పాలకులు చెబుతున్న నేటికి ఆచరణకు అమలు కాలేదు. కాకతీయుల కాలంలో రామగిరిపై నిర్మించిన రామగిరి కోట శిల్పకళా సంపదతో శోభిల్లుతోంది. పర్యాటకులకు ఆహ్లాదపరుస్తూ అలరిస్తోంది. కాకతీయుల శిల్ప సాంస్కృతిక సంపదకు తార్కాణంగా నిలుస ...శ్రావణ మాసంలో వచ్చే భక్తులకు. సందర్శకులకు నిలయంగా మారింది. ఇక్కడి నిర్మింపజేసిన రాతి కట్టడాలు అప్పటి శిల్పకళా నైపుణ్యాన్ని చాటుతాయి. రాతిపై చెక్కిన సుందర దృశ్యాలు పర్యాటక లలను మంత్ర ముగ్ధులను చేస్తుంది.

### వనవాసంలో రామగిరిపై రామచంద్రుడు....

వనవాసం కాలంలో శ్రీరాముడు రామగిరిపై కొద్దిరోజులు కుటీరం ఏర్పరుచుకుని సీతా లక్ష్మణులతో ఉన్నారని పెద్దలు చెబుతారు. ఈ ఖిల్లాపై సీతారామలక్ష్మణులు సంచరించినట్లు చెప్పబడుతున్న కొన్ని ఆనవాళ్లు ఇప్పటికీ చెక్కుచెదరకుండా పర్యాటకులకు దర్శనమిస్తాయి. ఖిల్లా పైన గల బండరాతిపై శ్రీరాముని పాదాలు, సీతాదేవి స్నానమాచరించిన కోలనుతో పాటు శ్రీరామునితో సంచరించిన ఆంజనేయుని విగ్రహం కూడా నెలకొల్పబడింది.

### "నాటి వాడలు... నేడు పల్లె సీమలు..."

రాజుల పరిపాలన కాలంలో వాడలుగా పిలువబడిన రామగిరి దుర్గం చుట్టుపక్కల ప్రాంతాలు నేడు పల్లెసీమలు గా మారాయి. వాడల యొక్క విశిష్టతను బట్టి నేటికి ఆ గ్రామాల పేర్లు అలాగే కొనసాగ తుండడం విశేషం. రత్నాలు విక్రయించే వీధిని రత్నాపూర్ మహ్మదీయుల కాలంలో బేగంలు నివాసం ఉండే ప్రాంతం నేడు బేగంపేట గా పిలవబడుతోంది. అదే విధంగా పోతన పేరుతో ఉన్న వాడ ను పోతారంగా, ఆయన తల్లి లక్కమాంబ పేరుతో ఉన్న ప్రాంతాన్ని లక్కారం అని, నాగాళ్లు నిలిపేచోటును నాగేపల్లి అని, శుక్రవారం సంత జరిగే చోటును శు క్రవారం పేట అని ఆదివారం సంత జరిగే చోటు ఆదివారంపేటగా, మైదపుపిండి విసురు రాళ్ళు ఉండే చోటుకు మైదంబండ గా, గుండరాజు పేరున గుండారం అనే పేర్లు వాడుకలోకి వచ్చినట్లు స్థానికులు చెబుతారు.

### దుర్గంలో చూడాల్సిన ప్రదేశాలు.....

రామగిరి దుర్గం అంతర్భాగంలో సాలుకోట, సింహల కోట, జంగే కోట, ప్రతాప రుద్రుల కోట, అశ్వశాల కోట, కోలువు శాల, మొఘల్ల, చెరశాల, గజశాల, భజనశాల, సభాస్థలి వంటి వాటితో పాటు చెక్కర బావి, సీతమ్మ బావి, పసరుబావి, సీతమ్మకోలను, రహస్య మార్గాలు, సొరంగాలు లాంటి అనేక ప్రదేశాలు పర్యాటకులను ఇట్టే మైమరిచిపోయేలా చేస్తాయి.

### "రామగిరి చరిత్ర వెలుగులోకి వచ్చిన విధం":-

రామగిరి చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి పలువురు రచయితలు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి రామగిరి చరిత్రను పుస్తకరూపంలో ప్రచురించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేటకు చెందిన యరబాటి బాబురావు, కమానూర్ మండలానికి



చెందిన మాధవరావు, బలరాందాస్లు 'రామగిరి మహత్యం పేరుతో ఓ గ్రంథాన్ని రాశారు. వీరికంటే ముందు రామగిరి చరిత్రను వెలికితీసిన ఘనత ఆర్. బాల ప్రసాద్ కు దక్కుతుందంటారు.

### "కళ తప్పుతోందా..?

గత చరిత్ర వైభవానికి సజీవ సాక్ష్యమైన రామగిరిఖిల్లా... ప్రభుత్వం, పురావస్తు శాఖల నిర్లక్ష్యం మూలంగా కళావిహీనమవుతోంది. ప్రాచీన సంస్కృతికి, కళా వైభవానికి అద్దం పట్టిన ఇక్కడి కట్టడాలు కాలగం కలిసి పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఈ కళా సంపద కనుమరుగు కాకుండా ఈ చారిత్రాత్మక కళా సంపదను పరిరక్షించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. ఇదిలా ఉండగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అప్పటి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి విద్యాసాగర్రావు పాదయాత్ర చేపట్టి రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, అదే విధంగా పలు ప్రభుత్వాలు మారుతున్న పర్యాటక కేంద్రంగా మాత్రం మారడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అరుదైన కళాసంపదను కాపాడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

### ఖిల్లాకు వెళ్లాలంటే...

కరీంనగర్ నుండి మంథని రహదారిలోని 58 కిలోమీటర్ల దూరంలో రామగిరిఖిల్లా ఉంటుంది. బేగంపేట క్రాస్ రోడ్డు నుంచి బేగంపేట గ్రామంలోకి వెళ్లి రామగిరి ఖిల్లాకు చేరుకోవచ్చు. అదే విధంగా రత్నాపూర్ గ్రామం నుంచి కూడా రామగిరి ఖిల్లా ప్రాంతంకు చేరవచ్చు. ప్రతి శ్రావణ మాసంలోని శని, సోమ వారాల్లో ఖిల్లాపైకి ఉత్సవాలు జరుగుతుంటాయి.కాకతీయుల కాలంలో రామగిరిపై నిర్మించిన రామగిరి కోట శిల్ప కళా సంపదతో శోభిల్లుతోంది. పర్యాటకులకు ఆహ్లాదపరుస్తూ అలరిస్తోంది. కాకతీయుల శిల్ప సాంస్కృతిక సంపదకు తార్కాణంగా నిలుస్తూ... శ్రావణ మాసంలో వచ్చే భక్తులకు, సందర్శకులకు నిలయంగా మారింది. మిగతా సీజన్ల కంటే శ్రావణమాసంలోనే ఇక్కడికి వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. దీనికి ఈ సీజన్లో దట 0గా పరుచుకునే పచ్చదనం ఒక కారణమైతే... శ్రావణ మాసంలో ఇక్కడ పూజలు చేయడానికి పురోహితులు కూడా అందుబాటులో ఉండటం మరో కారణం.







# సకల శుభాలనిచ్చే..పండగల మాసం శ్రావణ మాసం

## - నేటి నుంచి శ్రావణ మాసం ఆరంభం - ప్రతి ఇంట,ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ





**సూర్య,రాయికల్**

శ్రావణ మాసం.. హిందువులకు అత్యంత పవిత్రమైనది.ఇది పార్వతీ పరమేశ్వరులకు ఎంతో ప్రీతికరమైన మాసం.పైగా వర్షాకాలంలో వస్తుంది. ప్రకృతి రమణీయతకు,ఆధ్యాత్మిక వాతావరణానికి అనుకూలంగా ఉంటుంది.ఈ సమయంలో మహాదేవుడిని ఆరాధించడం వల్ల కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి. వ్రతాలు,నోములు ఆధారంగా కూడా ఈ నెల ఎంతో ప్రత్యేకమైనది.ఈ మాసంలోనే నిండు సౌభాగ్యం కోసం మహిళలు వరలక్ష్మీదేవి వ్రతం ఆచరిస్తారు.కొత్త పనులు ప్రారంభించడానికి, వివాహాది శుభకార్యాలకు,గృహ ప్రవేశాలకు, నామకరణాలకు అనుకూలంగా ఉండే మాసం ఇది. శ్రావణ మాసం జూలై 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది.పండుగులకు,పూజలకు ఎంతో విశేషమైనది.

### - శ్రావణమాసం విశిష్టత...

హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసం విశిష్టమైనదిగా భావిస్తారు.చాంద్రమానం ప్రకారం తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. పౌర్ణమి తిది రోజు చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు కాబట్టి ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది.అలాగే స్థితికారుడైన శ్రీ మహావిష్ణువు యొక్క జన్మ నక్షత్రం కూడా శ్రావణ నక్షత్రం కాబట్టి శ్రావణ మాసం అని కూడా వచ్చిందని చెబుతారు.ఈ మాసంలో చేసే పూజలు ఎంతో విశిష్టమైనవిగా హిందువుల నమ్మకం. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణ మాసం.లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘసుమంగళీ ప్రాప్తంతో పాటు,అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ.తిథులతో కూడా సంబంధం లేకుండా అష్టమి,నవమి,అమావాస్య రోజుల్లో కూడా పూజలు,పండుగలు చేసే మాసం ఈ శ్రావణ మాసం మాత్రమే.అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు.ఈ శ్రావణ మాసంలో శివ కేశవులను నిష్టతో,అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తారు.శ్రావణ సోమవారం,శ్రావణ మంగళవారం,శ్రావణ శుక్రవారం,శ్రావణ శనివారం ఇలా ఈమాసంలో ప్రతి రోజూ విశిష్టతతో కూడుకున్నదే.ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని నమ్మకం.

### - ఆధ్యాత్మిక మాసం..శ్రావణ మాసం.

స్థితికారుడైన శ్రీమహావిష్ణువు, ఆయన దేవేరి శ్రీమహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం ఈ శ్రావణమాసం. ఈ శ్రావణ మాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు, పూజలు ఆచరిస్తారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారు. అంతే కాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన, పవిత్రమైన మాసం. ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందేకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారు. అలాగే పెళ్లిళ్లు,శుభకార్యాలకు సైతం ఈ మాసం ఎంతో విశిష్టమైనది.శ్రావణం శివుడు, శ్రీమహావిష్ణువు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది. ఈ మాసంలో చేసే పూజలు, వ్రతాలు ఎంతో విశేషమైనవిగా భావిస్తారు .శివుడికి ఎంతో ప్రత్యేకం సముద్ర మథనం సమయంలో వెలువడ్డ హాలాహలాన్ని శివుడు లోక కళ్యాణం కోసం సేవించిన మాసం ఈ శ్రావణ మాసంగా చెబుతారు. అందుకే ఈ మాసంలో శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయడం శుభప్రదంగా భావిస్తారు. ముఖ్యంగా శ్రావణ సోమవారాలు శివుడి ఆరాధనకు ఎంతో విశిష్టమైనవి, శుభకరమైనవి.ఇక శ్రీమహావిష్ణువు జన్మ నక్షత్రం శ్రవణం కావడంతో ఈ మాసం ఆయనకు కూడా ఎంతో ప్రీతికరమైనది. ఈనెలలో విష్ణుపూజలు,సత్యనారాయణ వ్రతాలు చేయడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయి.ఇక మహిళలు ఈ మాసం సౌభాగ్యం,కుటుంబ శ్రేయస్సు, సుఖ సంతోషాల కోసం వ్రతాలు,నోములు ఈ శ్రావణ మాసంలోనే ఆచరిస్తారు. మహిళలకు శుభాలనిచ్చే మాసం శ్రావణ మాసం. శ్రావణ మాసంలో వచ్చే మరో ముఖ్యమైన పండుగ వరలక్ష్మీ వ్రతం. పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు అత్యంత వైభవంగా ఈ వ్రతాన్ని జరుపుకుంటారు.నిష్టతో, భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరిస్తే అష్ట ఐశ్వర్యాలు,సౌభాగ్యం కలుగుతుందని ప్రగాఢ విశ్వాసం.ఇక ఈ మాసంలో మంగళవారాల్లో వచ్చే మంగళ గౌరీ వ్రతం కూడా ఎంతో విశిష్టమైనది. కొత్తగా పెళ్లయిన వాళ్లు తమ ఐదోతనం కలకాలం నిలవాలని ఈ మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు.

### పండుగల మాసం శ్రావణ మాసం..

ఈ శ్రావణ మాసం పండుగల మాసం కూడా. ఈ శ్రావణ మాసంలో నాగ పంచమి,శ్రీ కృష్ణాష్టమి,రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు.ఇవి కాకుండా పెళ్లిళ్లు, గృహప్రవేశాలు,వ్యాపార ప్రారంభాలు వంటి శుభ కార్యాలకు ఈ మాసం అనువైనదిగా భావిస్తారు.ఇక శ్రావణ మాసం వర్ష రుతువుతో ప్రారంభమవుతుంది. వర్షాలు బాగా కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని కూడా రైతులు వేడుకుంటారు.సకల సౌభాగ్యాలను అందించే శ్రావణ మాసం అందరికీ శుభప్రదం.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సన్మానం

**సూర్య- సుల్తానాబాద్**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుల్తా నాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి, నగదు పారితోషికాన్ని అందజేశారు. గత మార్చిలో పదవ తరగతి పరీక్షలలో, ప్రభుత్వ పాఠశాలలో చదివి, మండలంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు బి.గాయత్రి, డి.లక్ష్మీ ప్రసన్న, ఎం.సింధుజ లకు లయన్స్ క్లబ్ ప్రతినిధి వలస నీలయ్య మరోసారి తన దాతృత్వాన్ని ప్రదర్శించి తన సొంత డబ్బు ఆరువేల నగదు పారితోషికాన్ని క్లబ్ ప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి రాజయ్య మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందించారు. సమాజానికి లయన్స్ క్లబ్ ద్వారా అవసరార్థులకు అనేక రకాల సేవలు అందించడం అభినందనీయమని, లయన్స్ క్లబ్బుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, పిట్టల వెంకటేశం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అధ్యాపకులు సతీష్, సారయ్య, విద్యార్థినీ విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో బిజెపి వైపు ప్రజల చూపు

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్**

**సూర్య, చొప్పదండి**



కాంగ్రెస్ టిఆర్ఎస్ అసమర్థ విధానాలతో విసిగిపోయిన ప్రజలు స్థానిక సంస్థల్లో నీతివంతమైన పాలన కోసం బిజెపి వైపు చూస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.చొప్పదండి పట్టణంలోని ఒక సమావేశ మందిరంలో బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాపు (కార్యశాల ) లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 లో చొప్పదండిలో కాంగ్రెస్కు ఒక ఎంపిటిసి స్థానం టిఆర్ఎస్ కు రెండు ఎంపీటీసీ స్థానాలు బిజెపికి నాలుగు ఎంపీటీసీ స్థానాలు వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్థానిక పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ విశేషమైన సేవా కార్యక్రమాల ద్వారా పార్టీని ప్రజలకు మరింత చేరువ చేశారని అన్నారు. రిజర్వేషన్లు ఏది వచ్చినప్పటికీ కమలం పువ్వు గుర్తును గెలిపించడానికి కార్యకర్తలు ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆయన ఉద్బోధించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ,తాజా మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్, తాజా మాజీ సర్పంచులు గుంట రవి , తిరుపతిరెడ్డి, గుడిపాట సురేష్, స్థానిక సంస్థల జడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, సీనియర్ నాయకులు మొగిలి సారయ్య, కిట్టు గౌడ్, ఊకంటీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీ...విరిగిన విద్యుత్ స్తంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రత్నాపూర్-పన్నూరు మధ్య విన్నీ రెస్టారెంట్ ఎదురుగా బుధవారం రాత్రి ఒక కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జు అయింది. 11 కెవి విద్యుత్ స్తంభం విరిగిపోయింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఎఈ కోరండ్ల మహేందర్ రెడ్డి ఆదేశాలతో లైన్ ఇన్స్పెక్టర్ చితల శ్రీనివాస్, లైన్ మెన్ బంగారు శివకుమార్, అసిస్టెంట్ లైన్ మెన్ తిప్పిరిశెట్టి రమేష్, ఆన్ మ్యాన్ గుండా చందన్ కుమారులు విరిగిన విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. నూతన స్తంభం ని వేశారు. విద్యుత్ శాఖకు సుమారు రూ.20 వేలు వరకు నష్టం వాటిల్లినట్లు తెలిసింది.

## పతిమ హాస్పిటల్ వారి ఉచిత బస్సు సేవలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




మంథని, ముత్తారం , మల్హర్ రావు, కమాన్ పూర్, రామగిరి మండలాల పరిసర ప్రాంత ప్రజలకు ప్రతిమ హాస్పిటల్ వారు ఉచిత బస్సు సౌకర్య సేవలు అందించనున్నట్లు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సదానందం, ఫౌండేషన్ సభ్యులు రాజశేఖర్ లు తెలిపారు. ప్రతి సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 8.00 గంటలకు మంథని నుంచి బయలుదేరడం జరుగుతుందని, కావున ఇట్టి మండలాల ప్రజలు వైద్య సేవల నిమిత్తం వినియోగించుకోగలరని తెలియచేసారు. మరిన్ని వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సదానందం 9705309496, ఫౌండేషన్ రాజశేఖర్ 8099816107 లను సంప్రదించగలరని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లపై రైతు వేదికలో సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి గురువారం అవగాహన సదస్సు జరిగింది. మేస్త్రీ లు, లబ్ధిదారులు,విఓఏ లతో సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులు నిర్మాణాలు వేగవంతం చేసే విధంగా వారికి మొరం సరఫరా, ఇసుక, ఒక్కింటికి రూ: 5.50 పైసలకే రాయితీ పై ఇటుక సరఫరా, ఆర్థిక సహాయం కోరే వారి కోసం మహిళా సంఘాల ద్వారా అందించే ఋణ సదుపాయాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బద్రి శైలజ రాణి, తహసీల్దార్ పి.సుమన్, స్పెషల్ ఆఫీసర్, వ్యవసాయ అధికారి చిందం. శ్రీకాంత్, ఎంపీఓ దేవరకొండ.ఉమేష్, ఏ.ఎస్.ఐ ఈదునూరి స్వామి, హౌసింగ్ ఏఈ రేఖ, పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, సీసీ లు, వీఓఏలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు 49వ జన్మదిన వేడుకలు హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ ఆధ్వర్యంలో ఐటీ రంగంలో అనేక మార్పులు తీసుకొని వచ్చారని అన్నారు. ఆయన కృషితో అనేక ఐటి కంపెనీలు తెలంగాణ ప్రాంతంలో తమ బ్రాంచీలు స్థాపించాయని, అనేక మంది ఐటీ రంగా నిపుణులకు ఉద్యోగాలు లభించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, సురేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, మాజీ కౌన్సిలర్లు అపరాజ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, రమాదేవి, గనిశెట్టి ఉమామహేశ్వర్, నాయకులు గందె శ్రీనివాస్, చందా గాంధీ, ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, నరేష్, కృష్ణ, ఇమ్రాన్, రోషేందర్, కొయ్యడ శ్రీదేవి, దిల్ శీను, మధుకర్, లక్ష్మణమూర్తి, డిష్ రమేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కొండాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్

సూర్య మేడిపల్లి



మండలంలోని కొండాపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన గుడిసెల గట్టయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి పార్టీ మేడిపల్లి మండల ప్రెసిడెంట్ చిట్యాల సురేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేయడాన్ని గురువారం రోజు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి తీవ్రంగా ఖండించాడు. కొండాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ ప్రజల సమక్షం లో మాట్లాడారు. మండలంలోని 12 గ్రామాల్లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ఇండ్లు లేని కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మండ లంలో మొత్తం 262 ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతగా మంజూరైనాయని అన్నాడు. కొండా పూర్ గ్రామంలో 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూ రు కాగా 35వ నెంబర్ గా నమోదు అయిన ఘట్టయ్య కుటుంబం ఇల్లు రెండో విడత మంజూరుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బీసీ బిడ్డ మన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మన మండలాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచితే ఓర్వలేని ప్రతిపక్ష బిజెపి పార్టీ చేసే నిరాధారమైన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మేదరి లాజర్, ఫ్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మేడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొంగోని రాజా గౌడ్, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, గడ్డం జలంధర్ రెడ్డి, కొండాపూర్ గ్రామ శాఖ ప్రెసిడెంట్ ముస్కెమ్ జలంధర్ గౌడ్, మరి పెల్లి స్వామి గౌడ్, చిట్యాల రాజేష్,ముక్కెర రమేష్, వేముల లింబాద్రి, దప్పు ప్రేమ్ సాగర్, కుంట శంకర్, జంగిలి నరేష్, దామెర సల్మాన్, ఎండి అన్వర్, ముస్కెమ్ నారాయణ, దేశెట్టి గంగాధర్, కుంట నారాయణలు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాల కోసం చివరి విడతగా దోస్త్ స్పెషల్ ఫేస్ షెడ్యూల్ విడుదల

సూర్య జగిత్యాల ప్రతినిధి

2025- 26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీలో అడ్మిషన్ పొందేందుకు రూపొందించబడిన దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్, తెలంగాణ) చివరి విడతగా స్పెషల్ ఫేస్ నోటిఫికేషన్ ను ఉన్నత విద్యామండలి జూలై 24 న విడుదల చేయడం జరిగిందని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ, దోస్త్ కన్వీనర్ జి.చంద్రయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. దోస్త్ స్పెషల్ ఫేస్ షెడ్యూల్ ప్రకారం విద్యార్థులు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జూలై 25వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, జూలై 25 వ తేదీ నుండి జూలై 31 వరకు వెబ్ ఆప్షన్ ప్రక్రియ ద్వారా కళాశాలలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.ఆగస్టు 3న స్పెషల్ ఫేస్ అడ్మిషన్ల అలాట్మెంట్ ప్రకటించడం జరుగుతుందని, ఆగస్టు 3 నుండి ఆగస్టు 6 వరకు సీట్లు పొందిన విద్యార్థులు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ను పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్ట్ చేసుకున్న విద్యార్థులు ఆగస్టు 4 నుండి ఆగస్టు 6వ తేదీ లోగా కళాశాలలో ఒరిజినల్ టిసి, ఇతర సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో వచ్చి రిపోర్టు చేయవలసి ఉంటుందని, విద్యార్థి ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయకపోయినా కళాశాలలో సిసిఓటిపి తో రిపోర్ట్ చేయకపోయినా సీటు రద్దు అవుతుం దని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ తెలియ జేశారు. స్పెషల్ ఫేస్ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు అడ్మిషన్ పొందుటకు చివరి అవకా శం అని విద్యార్థులందరూ స్పెషల్ ఫేస్ అవకా శాన్ని ఉపయోగించుకొని అడ్మిషన్ పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేయడం జరిగింది. దోస్త్ స్పెషల్ ఫేస్ నోటిఫికేషన్ ప్రకారం ఇప్పటి వరకు మూడు విడతలలో అడ్మిషన్ పొందని విద్యార్థులు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించ కుండా స్పెషల్ ఫేస్‌లో పాల్గొనవచ్చును. ఇదివరకు దోస్తు ద్వారా రిజిస్ట్రేషన్ చేయని విద్యార్థులు 400 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి స్పెషల్ ఫేస్ లో పాల్గొనవచ్చునని, సీసీఓటిపి ద్వారా ఇదివరకే కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు స్పెషల్ ఫేస్ ద్వారా అవకాశం ఉండదని తెలియజేయడం జరిగింది.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- కెసిఆర్ కిట్లను అందించిన బీఆర్ఎస్ నాయకులు

సూర్య ముస్తాబాద్

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల,పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ తల్లి ప్రధాన చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి,టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు, పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాలరావు,బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం పెద్దపీట


- ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి

సూర్య రుద్రంగి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపా లకు తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం పెద్ద పీట వేస్తుందని ఏఎంసీ చైర్మన్ చెలకల తిరు పతి అన్నారు. గురు వారం మండల కేంద్రంలో స్థానిక జెడ్పి ఎస్.ఎస్ హైస్కూల్లో కిచెన్ గార్డెన్ ను ప్రారంభించిన నాయకులు, అధికారులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లోనే కూరగాయ లను పండించడం అభినందనీయమని అన్నారు. కిచెన్ గార్డెన్‌లో పండించే కూరగాయలు ఎలాంటి మారక మందులు వాడకుండా ప్రకృతి సిద్ధంగా పండించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పౌష్టికాహారం విద్యార్థులకు అందించి వారి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో నటరాజు, ఎంపీఒ రాజేశ్వర్ గౌడ్, హెచ్.ఎం. సమ్మిరెడ్డి, మండల డాక్టర్ సురేష్ కుమార్, ఏఓ ప్రియదర్శిని, ఏఈఓ రామకృష్ణ, కార్యదర్శి రామదాసు, ఉపాధ్యాయులు గడప వేణు, సతీష్, రాజారెడ్డి,ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముప్కాల్ పాఠశాలకు కంప్యూటర్లు, ప్రింటర్ల వితరణ

సూర్య బాల్కొండ/ ముప్కాల్



ప్రముఖ పారిశ్రామికవేత్త చిట్టాపూర్ వాస్తవ్యులు ఏనుగుల దయానంద రెడ్డి గురువారం రోజు ఉదయం ముప్కాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మూడు కంప్యూటర్లతో పాటు ప్రింటర్లను అందజేశారు. ఏనుగు దాయనంద్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో చిట్టాపూర్ మాజీ సర్పంచ్ న్యావనంది గణేష్, పీడీ రాజకుమార్‌లు పాఠశాలకు విచ్చేసి ప్రధానోపాధ్యాయులు యం.గంగారాంకు అందజేశారు. పాఠశాల తరుపున వారికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు సాలూరా మండలానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రాక

సూర్య బోధన్ రూరల్



నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి నేడు సాలూరలో పర్యటించనున్నట్లు సాలూరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందా ర్నా రవి తెలిపారు. సాలూర మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్టు మండల ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మందార్నా రవి పిలుపునిచ్చారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే...

సూర్య రాజంపేట



రాజంపేట మండలంలోని రైతు వేదికలో గురువారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రజలకు మేలు చేసే ప్రతి పథకం ప్రభుత్వ సంకల్ప ఫలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హు లైన ప్రతి ఒక్కరికీ సహాయంతో పాటు మద్దతు అందిస్తామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమాల ఎంపీడీవో బాలకృష్ణ, తాసిల్దార్ జానకి, బీజేపీ మండల అధ్యక్షుడు, నాయకులు పాలుగోన్నారు.

## రైతులకు యూరియ కొరత లేదు

- మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ వెల్లడి

సూర్య మోర్తాడ్



రైతులకు సరిపడా యూరియా అందు బాటులో ఉందని, దీని విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ అన్నారు. గురువారం మండల పరిధి లోని షెట్ పల్లి, మోర్తాడ్ సొసైటీ ల పరిధిలో రైతులకు సరిపడా యూరియాను పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత ఏ మాత్రం లేదని, రైతులకు అవసరానికి సరిపడా యూరియా అందించడం జరుగుతుందని అన్నారు. రైతులు కూడ ఎవరు అవసరానికి మించి యూరియాను తీస్కొని కృతిమ కొరత సృష్టిం చవద్దని రైతులకు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మండలానికి 2205 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. ప్రతిరోజూ మండలానికి 40 నుండి 60 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు ఎవరు యూరియా విషయంలో ఇబ్బంది పడొద్దని ఆయన కోరారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఆర్మూర్ ఎసిపి

సూర్య ఏర్గట్ల



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలో ఆర్మూర్ డివిజన్ అసిస్టెంట్ కమి షనర్ జె వెంకటేశ్వర్ రెడ్డి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్ నిర్వహించారు. అనంతరం స్టేషన్లో ఉన్న రికార్డులు, కేసు డైరీలు,నిత్య కార్యకలాపాలను పరిశీలించారు. నేరాల నియంత్రణకు అవసరమైన చర్యలపై వివరాత్మకంగా సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. గ్రామాల్లో నిఘా పెంచి నేరాల నివారణకు కృషి చేయాలని శ్రద్ధతో విధులు నిర్వహించాలని ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ సీఐ పొన్నం సత్యనారాయణ, ఎస్ఐ పడాల రాజేశ్వర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు

సూర్య నిజాంసాగర్



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో కేటీఆర్‌ను కలిసిన ఆయన కేటీఆర్‌కు శాలువా కప్పి మెమెంటో ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.